వైఎస్ఆర్-అన్నమయ్య వార్త

తెలుగు జాతీయ దినపత్రిక

బుధవారం 04 అక్టోబర్ 2023

వినయ్‌కుమార్‌కు గాంధీ ఎక్సలెన్స్ సర్వీస్ పురస్కారం

రాయచోటి, అక్టోబరు 3, ప్రభాతవార్త

హైదరాబాదు పట్టణంలోని తెలంగాణ సరస్వతి పరిషత్‌లో శ్రీలంబోదర కల్చరల్ అకాడమీ రాజన్న సిరిసిల్ల వారు ఘనంగా నిర్వహించిన మోహన్‌దాస్ కరంచంద్ గాంధీ జయంతి వేడుకలలోభాగంగా జాతీయ స్థాయి మహాత్మ గాంధీ ఎక్సలెన్స్ సర్వీస్ పురస్కారాన్ని తెలంగాణ రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ మరియు మాజీ కేంద్ర మంత్రి సముద్రాల వేణు గోపాలాచారి చేతుల మీదుగా డా.అబ్దుల్ కలాం యువ కెరటం ట్రస్ట్ డైరెక్టర్ వినయ్‌కుమార్ అంద కున్నారు. వినయ్ కుమార్ విద్యార్థి దశ నుంచే ఎన్నో విస్తృత స్థాయి సేవా కార్యక్రమాలు చేస్తున్నారు. అలాగే ఎన్నో ఉచిత సేవా కార్యక్రమాలు విద్యార్థుల కోసం నిర్వహించారు. విద్యార్థుల్లో ఉండే ఎన్నో నైపుణ్యాలను వెలికితీసేందుకు కృషి చేసి కార్యక్రమాలు నిర్వహించినందుకు గాను జాతీయ స్థాయి మోహన్‌దాస్ కరంచంద్ గాంధీ పురస్కారాన్ని అందించినట్లు వినయ్‌కుమార్ తెలిపారు. అతి చిన్న వయసులోనే వినయ్‌కుమార్ జాతీయ స్థాయి మోహన్‌దాస్ కరంచంద్ గాంధీ ఎక్సలెన్స్ సర్వీస్ పురస్కారం అందుకోవడంపై వినయ్‌కుమార్‌ను పలువురు ప్రముఖులు అభినందనలు తెలిపారు.

అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం లారీ బోల్తా

15 టన్నుల బియ్యంను సీజ్‌చేసి వాల్మీకిపురం గోడౌన్‌కు తరలింపు

గుర్రంకొండ, అక్టోబర్ 3, ప్రభాతవార్త

ప్రొద్దుటూరు నుండీ బెంగుళూరుకు అక్రమంగా తరలిస్తున్న చౌకదుకాణాల బియ్యం లారీ మొటుకు క్రాస్ ఎరికలవాలరి ఇళ్ళ దగ్గర మంగళవారం ఉదయం బోల్తాపడింది. తరలిస్తున్న 15టన్నుల బియ్యంను సీజ్‌చేసి వాల్మీకిపురం గోడౌన్‌కు తరలించి డ్రైవర్, బియ్యం యజమానిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ దిలీప్ కుమార్ తెలిపారు. వివరాలు ఇలా వున్నాయి. మంగళవారం ఉదయం సుమారు 9 గంటల ప్రాంతంలో ప్రొద్దుటూరు నుండీ బెంగుళూరుకు తరలిస్తున్న డ్రైవర్ వెంకట్రమణ, యజమాని శివనాథ్ తరలిస్తుండగా అదుపు తప్పి ఎరికలవారి ఇళ్ళ దగ్గర బోల్తాపడింది. విషయం తెలుసు కున్న పోలీసులు సంఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించగా అవి రేషన్ బియ్యంగా గుర్తించి పోలీసులు తహశీల్దార్ ఖాజాబీకి సమాచారమందించారు. అక్కడున్న 240 బస్తాలు, రూ.3లక్షల విలువ చేస్తాయని చెప్పారు. సుమారు 15 టన్నులు వుంటా యని వీటిని సీజ్ చేసి వాల్మీకిపురం గోడౌన్‌కు తరలించినట్లు తెలిపారు.

జగనన్న ఆరోగ్య సురక్ష బృహత్తర కార్యక్రమం

డిప్యూటీ సీఎం అంజాద్‌బాష

కడప అక్టోబర్ 03, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో రాష్ట్రాన్ని ఆరోగ్య వంతమైన రాష్ట్రంగా తీర్చిదిద్దుతామని, పేద బడుగు బలహీన వర్గాల ప్రజలు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎస్.బి. అంజాద్ భాష పేర్కొన్నారు. మంగళవారం స్థానిక నకాశ్ వీధి పెద్ద దర్గా (అమీన్ పీర్ దర్గా) ప్రాంత సమీపంలోని ఖాళీ ప్రదేశ మైదానంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, నగరపాలక సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో మండి బజర్, బల్లారి రోడ్డు, అబ్దుల్ నబీ స్ట్రీట్, ఖలీల్ నగర్, నకాశ్ ప్రాంతాలకు సంబంధించి జగనన్న ఆరోగ్య సురక్ష 2వ క్యాంపు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ బి అంజాద్ భాష మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష అనే కార్యక్రమం ఈరోజు రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజక వర్గాల్లో కూడా ప్రారంభించడం జరిగిందన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష ముఖ్య ఉద్దేశం ప్రతి పేదవాడికి వైద్యం కూడా వారి గడపకు అందించాలనే ఆలోచనతోనే ప్రతి ఒక్కరికి మెరుగైన వైద్యం అందించాలని ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ గా ఈ రాష్ట్రాన్ని తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి లక్ష్యమని చెప్పారు. ఈరోజు జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో స్పెషలిస్ట్ డాక్టర్లతో వైద్య పరీక్షలు చేయడం జరిగిందని అన్నారు. మహిళలకు సంబంధించి గైనకాలజిస్టులు, ఆర్థోపెడిక్ డాక్టర్లు, చిన్నపిల్లల నిపుణులు, ఉన్నారని, కంటికి సంబంధించి, ఇతర ఐదు మంది డాక్టర్లు కూడా ఉన్నారన్నారు. ఈ శిబిరంలో వారి వారికి సంబంధించిన 11 రకాల పరీక్షలను కూడా వారికి నిర్వహించడం జరుగుతుందని అన్నారు. అవసరాన్ని బట్టి వారికి అన్ని పరీక్షలు ఇక్కడే నిర్వహించి వారికి తగు వైద్యం అందిస్తూ ఉచితంగా మందులు కూడా పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలందరూ కూడా సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. వాలంటీర్లు ఏఎన్ఎంలు మీ ప్రాంతాలకు వచ్చినప్పుడు మీరు లేని పక్షంలో, మీరు మీ ప్రాంతంలోని అర్బన్ హెల్త్ సెంటర్‌కు శిబిరం జరుగు సమయంలో నేరుగా వచ్చి పరీక్షలు చేయించుకునే అవకాశం ఉందని అన్నారు. కడప నియోజకవర్గంలో నాగరాజుపేటకు సంబంధించి అర్బన్ హెల్త్ సెంటర్ ప్రాంతంలో మొదటి క్యాంపు నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈ క్యాంపును తనతోపాటు నగర మేయర్, మున్సిపల్ కమిషనర్ ప్రారంభించడం జరిగిందన్నారు. శిబిరానికి పెద్ద ఎత్తున మహిళలు రావడం జరిగిందని వారందరికీ ఆరోగ్య రక్షనే ప్రభుత్వ ధ్యేయంగా అని బాధ్యత వహించడం జరుగుతుందని అన్నారు.

అనంతరం నగర డిప్యూటీ మేయర్ నిత్యానంద రెడ్డి, నగర అధ్యక్షులు నరపు రెడ్డి సుబ్బారెడ్డి మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రం లో లేని విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం లో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాని ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టి అమలు చేయడం జరిగిందని ప్రతి పేదవాడు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. తొలుత ఎస్ బి అంజాద్ భాష జగనన్న ఆరోగ్య సురక్ష కార్య క్రమాన్ని ప్రారంభించారు. అనంతరం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఏర్పాటు చేసిన ప్రతి స్టాల్ ను పరిశీలించారు, అలాగే స్టాలలోని వైద్యులతో, సిబ్బందితో అక్కడికి విచ్చేసిన రోగులతో వివరాలు అడిగి తెలుసుకొని కొన్ని సూచనలు ఆదేశాలు జారీ చేశారు. తదనంతరం అంజాద్ భాష శిబిరంలో బి.పి, షుగర్ పరీక్షలు చెహించు కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సూర్య సాయి పర్సవీన్ చంద్, డిప్యూటీ మేయర్ నిత్యానంద రెడ్డి, మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ సూర్య రమణా రెడ్డి, మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ ఇబ్రహీం మియా, యువనాయకుడు ఎన్. బి. అహమ్మద్ బాషా, నాయకులు నారపురెడ్డి సుబ్బారెడ్డి, తోట కృష్ణ, సుబాన్ బాషా, చాక్లెట్ గౌస్, పవర్ అల్తాఫ్, రిజ్వాన్, కార్పొరేటర్లు అరీఫుల్లా, జహీర్, అక్బర్ అలీ, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కే నాగరాజు, వైద్యులు వైద్యాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రత్యేక ఓటర్ జాబితా సవరణ పూర్తి చేయండి

జిల్లా కలెక్టర్ల వీడియో కాన్ఫరెన్సులో రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ముఖేష్‌కుమార్

కడప అక్టోబర్ 02, ప్రభాతవార్త

ప్రత్యేక ఓటర్ జాబితా 2024 సంక్షిప్త సవరణకు సంబంధించి.. క్లెయిమ్స్ అండ్ అబ్జెక్షన్స్ పెండింగ్స్ ను వెంటనే క్లియర్ చేయాలని రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ముఖేష్ కుమార్ మీనా జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. మంగళవారం విజయవాడలోని ఎలక్షన్ కమిషన్ కార్యాలయం నుండి "ప్రత్యేక ఓటర్ల జాబితా సంక్షిప్త సవరణ 2024" కు సంబంధించి రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమానికి.. కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాలు నుండి జిల్లా కలెక్టర్, వి.విజయ్ రామరాజు తోపాటు.. డిఆర్వో గంగాధర గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ మీనా మాట్లాడుతూ.... ఓటర్ల జాబితా సవరణకు సంబంధించి వివిధ రాజకీయ పార్టీలు అందించిన క్లెయిమ్స్ అండ్ అబ్జెక్షన్స్ పెండింగ్ లేకుండా వెంటనే క్లియర్ చేయాలన్నారు. క్లెయిమ్స్ అండ్ అబ్జెక్షన్స్ ఒకటికి రెండుసార్లు పరిశీలన చేసి తప్పులు లేని స్వచ్ఛమైన ఓటర్ల జాబితా రూపొందించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ఓటరు జాబితా ఇంటింటి పరిశీలన పూర్తి చేయాలని సదరు పరిశీలన సమాచారాన్ని ఎప్పటికప్పుడు రాజకీయ పార్టీలకు అందజేయా లన్నారు. రాజకీయ పార్టీలతో సమావేశాలు నిర్వహించి డెత్, షిఫ్టెడ్, రిపీటెడ్ ఓట్ల సమస్యల పరిష్కరించడం గురించి వారికి తెలియజేయాలన్నారు. రాజకీయ పార్టీల నాయకులకు పునఃపరిశీలన, ఫిర్యాదుల పరిశీలన, ఈవీఎంల యాక్సెప్టెన్స్ టెస్ట్ ప్రాసీజర్స్ అన్ని రకాల వివరాలపై రిపోర్ట్ లు ఎప్పటికప్పుడు అందజేయాలన్నారు. పోలింగ్ కేంద్రాల మార్పు నూతన పోలింగ్ కేంద్రాల ఏర్పాటు గురించి ఎన్నికల కమిషన్ నియమ నిబంధన ప్రకారం చేయాల్సి ఉంటుందన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ వి. విజయ్ రామరాజు మాట్లాడుతూ.. ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమానికి సంబంధించి వివిధ రాజకీయ పార్టీల నుంచి అందిన క్లెయిమ్స్ అండ్ అబ్జెక్షన్స్ అన్ని పరిశీలించడం జరుగుతోందన్నారు. జిల్లాలో పోలింగ్ స్టేషన్ల వారీగా తొలగించిన డబుల్ ఓట్లను మరొకసారి తనిఖీ చేయాలని, మూడు పార్ట్‌లలో ఎలా తొలగించారో ఒకవేళ అసలైన ఓట్లు తొలగించి ఉంటే, ఎక్కడ తప్పు జరిగిందో తనిఖీ చేయాలని నియోజకవర్గ ఈఆర్వోలు, తహసీల్దార్లను ఆదేశించినట్లు తెలిపారు. జిల్లాలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నాయకులకు ఎప్పటికప్పుడు అన్ని వివరాలను తెలియజేస్తూ.. స్వచ్ఛమైన ఓటర్ జాబితా రూపకల్పనకు అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతోందన్నారు.

భూ కుంభకోణంలో కుంభకోణం

పులివెందుల, అక్టోబరు 03, ప్రభాతవార్త

భూ కుంభకోణంలో కుంభకోణం జరిగిందని తెదేపా మాజీ ఎమ్మెల్సీ మారెడ్డి రవీంద్రనాథరెడ్డి అన్నారు. పులివెందులలోని తెదేపా కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రెవెన్యూ యంత్రాంగం పరిధిలో నకిలీ ఎన్‌వోసీ స్కాం జరిగిందని కలెక్టరు స్వయంగా ఆర్డీవోకు, పోలీసు శాఖకు ఫోర్జరీ చేసి నకిలీ పత్రాలను సృష్టించారని సంబంధిత వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని సూచించారని కానీ రెవెన్యూ అధికారులు ఫిర్యాదు చేయా ల్సి ఉండగా అలా వారు చేయకుండా బాధితుల నుండి ఫిర్యాదు చేయించి కేసు నీరు గార్చే ప్రయత్నాలు జరిగాయన్నారు. రెవెన్యూ అధికారులు ఫిర్యాదు చేస్తే ఆ కేసు అలాగే కొనసాగి దాని వెనుక ఉన్న వైకాపా నాయకులు చిక్కుకుంటారని, వారిని తప్పించేందుకు ప్రైవేటు వ్యక్తితో ఫిర్యాదు చేయించారన్నారు. దీని ద్వారా మూడు నెలలకు నిందితులకు బెయిల్ వస్తుందని, ఆ తరువాత లోక్‌అదాలత్‌లో కేసు కొట్టేయించు కోవచ్చన్న పక్కా ప్రణాళికతో చేయడం జరిగిందన్నారు. పోలీసులు ఖచ్చితంగా వ్యవహరించి ఉంటే దొండ్లవాగుకు చెందిన విద్యానందరెడ్డి రూ.10 లక్షలు విలువ చేసే భూమిని ఎన్‌వోసీ తీసుకు రావడానికి రూ.75లక్షలు ఎలా ఇచ్చారని అలా ఇచ్చిన భూమి కూడా దేవిరెడ్డి శివశంకర్‌రెడ్డి కొడుకు యశ్వంత్‌రెడ్డి పేరు మీద రిజిష్టరు అయిందన్నారు. ఆ లంచం ఇచ్చిన సొమ్ము రికవరీ ఎక్కడ అని, లంచం ఇచ్చిన వ్యక్తిపైన కూడా కేసు నమోదు చేయాలి కదా అని ఆయన అన్నారు. పోలీసులు అధికార ప్రభుత్వ ఒత్తిడికి లొంగి తొత్తులుగా వ్యవహరిస్తు న్నారన్నారు. ఈ మధ్యలో తెదేపాలో చేరిన ఎస్టీ వారిని చిన్న సమస్యతో కూడా వారం రోజులుగా స్టేషన్‌కు పిలిపించుకుంటూ ఇబ్బందులు పెడుతున్నారన్నారు. అంబకపల్లె గ్రామంలో తెదేపా కార్యకర్త నాగరాజు హత్య కేసులో ఆరు మందిని అరెస్టు చేశారని, మిగిలిన ఇద్దరినీ ఇప్పటికీ అరెస్టు చేయలేదన్నారు. ఈ భూ కుంభకోణంలో ఎవరైనా ప్లాట్లు కొని ఇబ్బందులు పడుతోంటే వారి వైపున తెదేపా నిలబడి పోరాడుతుందన్నారు. ఇప్పటికైనా పోలీసులు తమ వ్యవహారాలను మార్చుకోకపోతే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని అన్నారు. కార్యక్రమంలో లింగాల మండల కన్వీనరు విశ్వనాథరెడ్డి, అమర్, మాజీ మార్కెట్ కమిటి ఛైర్మన్ తూగుట్ల రాఘవ రెడ్డి, తెదేపా పట్టణ అధ్యక్షుడు కొరియర్ ప్రసాద్ పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవి

- కేసు నీరుగార్చేందుకే ప్రైవేటు వ్యక్తితో ఫిర్యాదు
- స్కాం వెనుక ఉన్న వైకాపా వారిని తప్పించేందుకే ప్రయత్నాలు
- లంచం ఇచ్చిన రూ.75లక్షల రికవరీ ఎక్కడ ?

పాఠశాల పక్కనే ఎగ్జిబిషన్

- విద్యార్థులకు ఇబ్బందులు
- అసాంఘిక కార్యక్రమాలు పెరిగే అవకాశం?
- విద్యార్థులకు అకతాయిలతో ఇబ్బందులు?
- చోద్యం చూస్తున్న అధికారులు

బద్వేల్, అక్టోబర్ 3, ప్రభాతవార్త

పాఠశాల పక్కనే ఎగ్జిబిషన్ అధికారులు మామూలు తీసుకొని అనుమతులు ఇవ్వడంతో విద్యార్థులు అనేక ఇబ్బందులు పడే అవకాశం ఉందని తల్లిదండ్రులు పాఠశాల యాజమాన్యం ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పట్టణంలోని గాండ్ల వీధిలో ఉండే శ్రీ చైతన్య పాఠశాలలో వేలాది మంది విద్యార్థులకు విద్యాబోధన అందిస్తున్నారు. అయితే ఈ పాఠశాల పక్కనే ఖాళీ స్థలం ఉండడం వల్ల గతంలో ఆకతాయిలు మద్యం సేవించి అక్కడే మద్యం బాటిల్ వేయడంతో విద్యార్థులు ఆందోళన గురికావడంతో యాజమాన్యం ఒక సారి పోలీసులకు సమాచారం అందించారు. తర్వాత ఆకతాయిలు అటువైపు రావడమే మానీవేసినప్పటికీ మళ్లీ యధాతథంగా ఆకతాయిలు ఈ ప్రాంతంలో వెకిలి చేష్టలు చేస్తూ విద్యార్థినులకు ఇబ్బంది కలిగిస్తున్నట్లు పాఠశాల యాజమాన్యం ఈమధ్య ఆందోళన వ్యక్తం చేసింది. ఇటువంటి సమయంలో స్కూల్ పక్కనే ఎగ్జిబిషన్ ఏర్పాటు చేస్తూ ఉండడంతో యాజ మాన్యంతో పాటు, విద్యార్థినిలు తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇక రేపటి నుంచి ఆకతాయిలు ఎక్కువవడమే కాకుండా పాఠశాలకు వచ్చే విద్యార్థిలకు ఇబ్బంది కలిగించే అవకాశం ఉందని ఆందోళన చెందుతున్నారు. పాఠశాల పక్కనే ఎగ్జిబిషన్ అనుమతి ఇవ్వడంపై అధికారులు తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎగ్జిబిషన్ ప్రారంభమైతే నిత్యం ప్రజలతో రద్దీగా ఉండే ఈ ప్రాంతంలో ఎన్నో అరాచకాలు జరిగే అవకాశం లేకపోలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎగ్జిబిషన్ ఉందంటేనే పరిసరాల్లో ఆకతాయితోపాటు కుర్రకుంక వెకిలీ చేష్టలు చేయడం సర్వసాధారణం. ఉదయం నుంచి రాత్రి వరకు జనాలు అలజడి ఎక్కువగా ఉంటుంది. ఇటువంటి సమయంలో విద్యార్థినులు పాఠశాలకు వెళ్లాలంటేనే ఇబ్బందులు తప్పవని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పక్కనే పాఠశాల ఉన్నప్పటికీ అధికారులు ఏ విధంగా ఎగ్జిబిషన్ అనుమతులు ఇచ్చారని మండిపడుతున్నారు. మామూలు ఇచ్చి అనుమతులు తెచ్చుకొని ఏవైనా చేయొచ్చు అనుకుంటే పొరపాటని చుట్టూ పరిసరాలను పరిశీలించి వేటికైనా అనుమతులు తెచ్చుకుంటాం తప్పేంటి మా స్థలం నా ఇష్టం అంటే ఎలా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. మా స్థలం అని ఏవైనా అసంఘిక కార్యక్రమాలకు పాల్పడితే పోలీసులు చూస్తుంటారా ! తప్పు చేస్తే ఎవరినైనా శిక్షిస్తారు కదా. అలాగే ఇక్కడ కూడా ఎగ్జిబిషన్కు అనుమతి ఇవ్వడంపై మండిపడటం వెనక అనేక కారణాలు ఉన్నాయి. ఉన్న పరిస్థితులను దృష్టి లో ఉంచుకొని అనుమతి ఇవ్వాళ తప్ప ఇష్టానుసారంగా అనుమతులు ఇస్తే దాని వల్ల ఎంతమంది నష్టపోతారో ఎంతమంది ఇబ్బంది పడతారో ఆలోచించకుండా చేయడంపై జరిగే పరిణామాలకు ఎవరు బాధ్యత వహిస్తారని మండిపడు తున్నారు. ఎగ్జిబిషన్ ప్రారంభమయ్యాక ఆకతాయిలు చేష్టలతో జరగడానికి ఏమైనా జరిగితే పరిస్థితి ఎలా ఉంటుందని దీనికి ఎవరు బాధ్యత వహిస్తారని విద్యార్థిని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పాఠశాల యాజమాన్యం కూడా ఏమి చేయలేక ఎగ్జిబిషన్ వారిని అడగలేక అధికారులు అడగలేక విద్యార్థులకు ఏ విధంగా రక్షణ కల్పించాలని తర్జనభజన పడుతున్నారు. అధికారులు చూసి చూడకుండా కన్ను మూసుకొని మామూలు తీసుకొని అనుమ తులు ఇచ్చారని మండిపడుతున్నారు. ఏమైనా ఎగ్జిబిషన్ వల్ల ఎన్ని సంఘటన చోటు చేసుకుంటాయో ఎలాంటి ప్రమాదాలు జరుగుతాయో త్వరలో తెలు స్తుంది. విద్యార్థినిలు ఉదయం నుంచి రాత్రి 7:00 వరకు విద్యాబోధన చేసుకొని తిరిగి ఇంటికి వెళ్లాలంటే ఎగ్జిబిషన్‌కి వచ్చే వారి వల్ల ఎన్ని ఇబ్బందులు ఎదురవుతాయని బిక్కుబిక్కుమంటూ గడుపుతున్నారు.

అవ్వాతాతలకు ఆసరాగా నిలుస్తున్న సీఎం

– సంబేపల్లెలో నూతనంగా మంజూరైన పెన్షన్ల పంపిణీలో ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి

సంబేపల్లె, అక్టోబరు 3, ప్రభాతవార్త

అవ్వా తాతలకు సీఎం జగన్ ఆసరాగా నిలిచారని ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. మంగళవారం సంబేపల్లె మండలానికి సంబంధించిన ఎంపీడీవో ఆర్యాలయంలో జరిగిన నూతనంగామంజూరైన పెన్షన్ల పంపిణీలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి నెలా 1వ తేదీన వాలంటీర్లు ఇంటికి వచ్చి పింఛన్లు అందిస్తుండడంతో లబ్ధిదారులు ఆనందంగా ఉన్నారని తెలిపారు. రాయచోటి నియోజకవర్గానికి 2271 నూతన పెన్షన్లు మంజూరు అయ్యాయని మండలానికి 340 పెన్షన్లు మంజూరయ్యాయని తెలిపారు. పెన్షన్ల కింద రాయచోటి నియోజకవర్గ పరిధిలో రూ.13 కోట్లు, సంవత్సరానికి రూ.150 కోట్లు రాష్ట్ర వ్యాప్తంగా రూ.1900 కోట్లు ఈ నాలుగేళ్ల కాలంలో రూ.లక్ష కోర్టు ప్రభుత్వం ఖర్చు పెట్టిందని ఇది ఒక రికార్డని ఆయన తెలిపారు. జనవరి నుంచి రూ.3వేలు పెన్షన్ అందించడం జరుగుతుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అవ్వాతాతలకు తెలిపారు.

జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలు సద్వినియోగం చేసుకోవాలి

జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి తెలిఎపారు. ఏడు రకాల రక్త పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి నాణ్యమైన మందులు, చికిత్సలు, శస్త్ర చికిత్సలు అవసరమైన వారికి ఆరోగ్యశ్రీ ద్వారా కార్పొరేట్‌ఆసుపత్రుల్లో వైద్య సేవలు అందుతాయని ప్రతి ఒక్కరూ ఈ శిబిరాలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నరసింహులు, తహసీల్దారు మహేశ్వరి బాయి, వైస్ ఎంపీపీ పొత్తూరు రవీంద్ర నాయుడు, ప్రతాప్‌రెడ్డి, మాజీ సర్పంచ్ వెంకటరమణారెడ్డి, మండల వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు వాసుదేవరెడ్డి, నియోజకవర్గ బీసీ సెల్ కన్వీనర్ నాగరాజు యాదవ్, జేసీఎస్‌కో కన్వీనర్ అమర్‌నాథ్‌రెడ్డి, సర్పంచులు అంచల రామచంద్ర, హసీనా నూర్, మోహన్, అమర్‌నాథ్‌రెడ్డి, రఘునాథరెడ్డి, దండు నాగభూషణ్‌రెడ్డి, వెంకటరమణ నాయక్, వెంకటరమణ నాయుడు, యువరాజు నాయుడు, ఎంపీటీసీలు భద్రయ్య, శ్రీధర్‌రెడ్డి, వరలక్ష్మీ, రామరాజు, రఘు, మీసాల ఆంజనేయులు, నాయకులు వసంతు శ్రీనివాసులురెడ్డి, వంగిమల్ల వేణుగోపాల్‌రెడ్డి, లక్ష్మీకర్‌రెడ్డి, వాయల్పాటి ఆనందరెడ్డి, కిశోర్‌రెడ్డి, కాకులపల్లె రమణారెడ్డి, గొల్లపల్లె సుబ్బారెడ్డి, మాజీ ఎంపీటీసీ శివయ్య, మాజీ డీసీఎంఎస్ డైరెక్టర్ బుల్లి వెంకటరమణ, తిరుపాల్ నాయక్, ఆర్ఎంపీ రాంమోహన్ పాల్గొన్నారు.

రాష్ట్రాన్ని రావణ కాష్ఠంలా చేస్తున్నారు

– మాజీ ఎమ్మెల్యే రమేష్‌కుమార్‌రెడ్డి

రాయచోటి, అక్టోబరు 3, ప్రభాతవార్త

రాష్ట్ర సీఎం జగన్‌మోహన్‌రెడ్డి తన పాలనతో రాష్ట్రాన్ని రావణ కాష్ఠంలా చేస్తున్నారని ప్రభుత్వ అవినీతిని ప్రశ్నిస్తే పోలీసులతో కేసులు పెట్టి సంకెళ్లు వేయడం పట్ల రాయచోటి నియోజకవర్గం తెదేపా ఇన్‌ఛార్జి మాజీ ఎమ్మెల్యే ఆర్.రమేష్‌కుమార్‌రెడ్డి ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. రాయచోటి పట్టణం బోస్‌నగర్‌లోని తెదేపా కార్యాలయం ఆవరణలో మంగళవారం తెదేపా నాయకులు, కార్యకర్తలతో రిలే నిరాహారదీక్ష శిబిరంలో తాళాలు వేయించుతూ నిరసన వ్యక్తం చేశారు. అవినీతి సొమ్ముతో అడ్డదారుల్లో అందలం ఎక్కిన జగన్‌కు ఏపీ ప్రజలు తగిన బుద్ధి చెప్పి శాశ్వతంగా కటకటాలలోకి నెట్టే రోజులు దగ్గర ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గాజుల ఖాదర్‌బాషా మాట్లాడుతూ ఆనాడు స్వాతంత్ర్యం కోసం బ్రిటీష్ వారిపై పోరాటం చేస్తే నేడు తెదేపా రాష్ట్రాల అభివృద్ధి యువత భవిష్యత్తు కోసం నిరంతం శ్రమించిన చంద్రబాబుకు మద్దతుగా ఒక నియంతపై మేము సైతం అంటూ రాష్ట్ర ప్రజలు అవినీతి సీఎంపై పోరాటం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో రాయచోటి పట్టణ అధ్యక్షుడు బోనమల ఖాదర్‌వల్లీ, రూరల్ అధ్యక్షుడు మురికినాటి వెంకట సుబ్బారెడ్డి, సంబేపల్లి మండలం మాజీ జడ్పీటీసీ సభ్యుడు నరసారెడ్డి, రామాపురం మండల క్లస్టర్ ఇన్‌ఛార్జి రామకృష్ణ, గౌస్, సహదేవరెడ్డి, మహబూబ్ బాషా, తెదేపా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ప్రవాసాంధ్రుల కుటుంబాలకు బీమా భరోసా

– ఏపీఎన్ఆర్టీఎస్ డైరెక్టర్ ఇలియాస్ బీహెచ్

కడప కార్పొరేషన్, అక్టోబరు 3, ప్రభాతవార్త

సీఎం జగన్‌మోహన్‌రెడ్డి మార్గదర్శకత్వంలో ఏపీ ఎన్ఆర్టీఎస్ ఛైర్మన్ మేడపాటి వెంకట్‌సారథ్యంలో ప్రవసాంధ్రుల సమస్యలు పరిష్కారం అవు తున్నాయి. 3 సంవత్సరాల కాల పరిమితిలో కేవలం రూ.550 మాత్రమే కట్టి ప్రవాసాంధ్ర భరోసా బీమా నమోదు చేసుకోవాలని ఏపీ ఎన్ఆర్టీఎస్ డైరెక్టర్ ఇలియాస్ బీహెచ్, రీజనల్ కోఆర్డినేటర్ ప్రసన్న సోమిరెడ్డి, యూఏఈ వైకాపా కన్వీనర్ సయ్యద్ అక్రమంలు కోరారు. ప్రమాదవశాత్తు కిందపడి గాయాలపాలైన కటిక నవీన్ కుమార్‌ను కమిటీ సభ్యులు పరామర్శించారు. ఏపీ ఎన్ఆర్టీఎస్ డైరెక్టర్, రీజనల్ కోఆర్డినేటర్, యూఏఈ వైకాపా కన్వీనర్‌లు దుబాయ్, కారమా ప్రాంతాల్లో ఉన్న ఉబయ గోదావరి జిల్లాలకు చెందిన సుమారు 150 కుటుంబాల వారిని కలుసు కున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రవాంధ్ర భరోసా బీమా ఆవశ్య కతను వివరించారు. కార్యక్రమంలో యూఈఏ వైకాపా నాయకులు రవి, కుమార్, ప్రేమ్, శేఖర్, వైఎస్ఆర్, నీలిమ, లక్ష్మీ విజయ, ప్రముఖ సామాజిక సేవకులు రెడ్డయ్యరెడ్డి, శ్రీనివాస చౌదరి, సయ్యద్ నాసర్, షేక్ అబ్దుల్లా, జహీ ర్, ఫర్ఫుద్దీన్, మేడిద శ్యాం, విజయ్‌కుమార్‌రెడ్డి,సుబ్రమణ్యంరెడ్డి పాల్గొన్నారు.

జగన్ పాలనలో వైద్యానికి పెద్దపీట

కడప కార్పొరేషన్, అక్టోబరు 3, ప్రభాతవార్త:

వ్యవసాయం, విద్యతో పాటు వైద్యానికి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పెద్దపీట వేస్తున్నారని వైకాపా జిల్లా వైద్య విభాగం అధ్యక్షులు డా.శివా నాయక్ కొని యాడారు. మంగళ వారం కడపలో విలేకరులతో వారు మాట్లాడుతూ వైసీపీలో కష్టపడే వారికి గుర్తింపు ఉంటుందని తెలిపారు. వైద్య విభాగం రాష్ట్ర కార్య దర్శులుగా పులివెం దుల నుంచి డా.వైఎస్ అభిషేక్‌రెడ్డి, డా.ఎస్ఎఫ్.బాషా, కడప నంద్యాల జోనల్ ఇన్‌ఛార్జిగా కడపకు చెందిన ప్రముఖ వైద్యులు డా.వారణాసి ప్రతాప్‌రెడ్డి, కడప నగర అధ్యక్షులుగా డా.సతీష్ కుమార్‌రెడ్డిని నియమించడం ఇందుకు నిదర్శన మన్నారు. జిల్లా కమిటీలో దాదాపు 22 మందిని, నగర కమిటీలో 35 మందిని నియమించారని చెప్పారు. జోనల్ ఇన్‌ఛార్జి డా.వారణాసి ప్రతాప్‌రెడ్డి మాట్లా డుతూ జగనన్న ఆరోగ్య సురక్ష విజయవంతం చేయడానికి రోజు క్యాంప్‌ల దగ్గర వైద్య విభాగం సభ్యులందరూ ప్రజలకు వైద్య సేవలు అందించడం జరుగు తుందన్నారు. కార్యక్రమంలో వైఎస్ ఆర్‌టీయూసీ జిల్లా అధ్యక్షులు జాషువ, జిల్లా నగర కమిటీ నాయకులు డా.పవన్‌రెడ్డి, గణేష్, రమేష్ నాయక్, సింధు, సావిత్రి, బ్రాహ్మణి పాల్గొన్నారు.

10లోగా బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు యాక్సప్టెన్సీ టెస్ట్ పూర్తి చేయాలి కలెక్టర్ గిరీష పీఎస్

రాయచోటి, అక్టోబరు 3, ప్రభాతవార్త

రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాను సారం ఈనెల 10లోగా బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్ల యాక్సప్టెన్సీ టెస్ట్ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ గిరీష పీఎస్ సంబంధిత అధికారులను ఆదేశిం చారు. మంగళవారం రాయచోటి మార్కెట్ యార్డులో గల ఈవీఎం గోడౌన్‌లో బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, వీవీ ప్యాట్ పనితీరుపై జరుగుతున్న యాక్సప్టెన్సీ టెస్ట్ విధానాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సంద ర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు ఈవీఎంల పనితీరును పరిశీలించడానికి బెల్ కంపెనీ నుంచి ఇంజినీర్లు రావడం జరిగిం దన్నారు. వారి ఆధ్వర్యంలో ఎలాంటి తప్పులు జరగకుండా యాక్సప్టెన్సీ టెస్ట పకడ్బందీగా పూర్తి చేయాలన్నారు. అన్నమయ్య జిల్లాకు మొత్తం 4444 బ్యాలెట్ యూనిట్లు, 3950 కంట్రోల్ యూనిట్లు, 4850 వీవీ ప్యాట్స్ రావడం జరిగిం దన్నారు. ఇందులో ఇప్పటి వరకు ఎన్ని యూనిట్లు పరీక్షలు పూర్తి చేయడం జరిగిందని కలెక్టరు ప్రశ్నించగా మొత్తం 1440 బ్యాలెట్ యూనిట్లు, సీయూ లను పరీక్షించడం జరిగిందన్నారు. ఈనెల 12 లోపు యాక్సప్టెన్సీ టెస్ట్ పూర్తి చేయుటకు ఎన్నికల కమిషన్ గడువు ఇచ్చిందని ఆలోపు వాటి తనిఖీ కూడా పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈవీఎం గోడౌన్ బయట ఫెన్సింగ్ నిర్మాణం, ఈవీఎం సెక్యూరిటీ గార్డులు ఉండడానికి రూము నిర్మాణం అంశాలను పరిశీలించి అధికారులకు తగు సూచనలు జారీ చేశారు. రాయచోటి కలెక్టరేట్ మినీ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి 2024 ఓటరు జాబితా సంక్లిష్ట సవరణ అంశంపై నియోజకవర్గ ఈఆర్‌ఓలు, ఏఈఆర్‌ఓలు, బీఎల్‌ఓలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం నిర్వహించి తీసుకోవాల్సిన చర్యలపై దిశా నిర్దేశం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్‌ఖాన్, డీఆర్వో సత్య నారా యణ, నియోజకవర్గ ఈఆర్వోలు, వీఈఆర్వోలు, బీఎల్‌ఓలు పాల్గొన్నారు.

5న 73 మంది ఉత్తమ ఉపాధ్యాయులకు సత్కారం

బద్వేల్ అక్టోబర్ 3, ప్రభాతవార్త

ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవం ఈనెల 5వ తేదీన వైయస్సార్ కడప, అన్నమయ్య జిల్లాలలో ఈ ఏడాది జిల్లా, రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలచే ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక కాబడిన 73 మందికి అవార్డు టీచర్స్ అసోసియేషన్, సంస్కృతి స్వచ్ఛంద సంస్థల సయుక్త ఆధ్వర్యంలో ఘనంగా సత్కరిస్తున్నట్లు ఆ సంస్థల గౌరవాధ్యక్షులు విద్వాన్ డాక్టర్ గానుగపెంట హనుమంతరావు, అధ్యక్షులు రామలింగరాజు, ఒంటేరు శ్రీనివాసరెడ్డి ప్రధాన కార్యదర్శి కే ఎల్ వి రమణయ్య అదనపు కార్యదర్శులు చంద్రశేఖర రెడ్డి, విజయ మోహన్ రెడ్డి తెలిపారు. ప్రొద్దుటూరులోని శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాలలో ఈనెల 5వ తేదీ శుక్రవారం సాయంత్రం మూడు గంటలకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తు న్నట్లు వారు పేర్కొన్నారు. ఈ సభకు ముఖ్య అతిథులుగా వైయస్సార్ కడప జిల్లా విద్యాశాఖ అధికారి రాఘవరెడ్డి, సర్వ శిక్ష అభియాన్ ప్రాజెక్ట్ ఆఫీసర్ అంబవరపు శ్రీనివాసుల రెడ్డి. వెంకటేశ్వర డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ హరి నారాయణ, ప్రొద్దుటూరు మండల విద్యాశాఖ అధికారులు సావిత్రమ్మ, శోభారాణి పాల్గొంటారని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ఈ ఏడాది ప్రభుత్వాలచే ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందిన వారంతా హాజరై జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు.

తెదేపా నాయకులకు పోలీసులు నోటీసులు జారీ

కడప వైద్యవిభాగం, అక్టోబరు 3, ప్రభాతవార్త

మాజీ సీఎం చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసన గా తెదేపా నాయకులు చేపట్టిన రిలే నిరాహారదీక్షల్లో భాగంగా ఈనెల 5వ తేదీన రాజ మహేంద్రవరంలో దీక్ష లకు తెదేపా నాయకులు జిల్లా నుంచి వెళ్లకుండా ముంద స్తుగా పోలీసులు నోటీసులు జారీ చేశారు. ఇందులో భాగంగా రిమ్స్ పోలీసులు చట్టపరమైన చర్యలు చేపడతామని నందమూరి యువ సేనాసమితి సభ్యులు, తెదేపా నాయకులు టీడీపీ నగర ఉపాధ్యక్షులు కొండా సుబ్బయ్యకు నోటీసులు అందజేశారు.

ఘనంగా బార్మీ అన్నదానం

కడప వైద్యవిభాగం, అక్టోబరు 3, ప్రభాతవార్త

కడప నగరంలోని మట్టి పెద్దపులి వద్ద పవిత్రమైన బాంర్మీ అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాకులు మాట్లా డుతూ మొహమ్మద్ ప్రవక్త జన్మదిన మాసోత్సవాల సందర్భంగా బార్మీ అన్న దానం చేయడం ఎంతో పుణ్య కార్యమన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మైనార్టీ నాయకులు షేక్ బాబు, కార్పొరేటర్ అజ్మతుల్లా, ఎషేక్ ఇజ్హార్ హుసేన్, ఖాదర్ హుసేన్, ముజామిల్, అద్నాన్, మొహమ్మద్ షాహిద్ హుసేన్, షాజీబ్, షాదాబ్ తదితరులు పాల్గొన్నారు.

చట్టం తన పని తాను చేసుకుపోతుంది : ఎమ్మెల్యే

కమలాపురం, అక్టోబరు 3, ప్రభాతవార్త

వైఎస్ఆర్‌సీపీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి మాట్లాడుతూ మాజీ సీఎం చంద్రబాబు అవినీతికి పాల్ప డ్డాడు కాబట్టే అరెస్టు చేశాన్నారు. రాష్ట్రంలో తెదేపా నాయకులు చేస్తున్న నిరాహారదీక్షలు కేవలం తూతూ మంత్రంగా సాగుతున్నాయన్నారు. చట్టం తన పని తాను చేసుకుపోతోందన్నారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు ఆర్వీ ఎన్ఆర్ వైస్ ఛైర్మన్ సాదిక్, శ్రీనివాసరెడ్డి, కౌన్సిలర్ నిఖిల్‌రెడ్డి, మండల గృహ సారథులు కన్వీనర్ రాజశేఖర్‌రెడ్డి, యువ నాయకుడు ఇస్మా యిల్, టీసీసీబీ వైస్ ఛైర్మన్ సుబ్బారెడ్డి, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న రిలే దీక్షలు

కమలాపురం, అక్టోబరు 3, ప్రభాతవార్త

మాజీ సీఎం చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసన గా రిలే దీక్షలు కొనసాగుతున్నాయి. మంగళవారానికి 21వ రోజుకు చేరు కున్న దీక్షల్లో అధిక సంఖ్యలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా నరసిం హారెడ్డి రిలే నిరాహారదీక్షలో పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశా రు. తక్షణం చంద్రబాబును విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

పేదలకు కొండంత అండ సీఎం సహాయనిధి : ఎమ్మెల్యే

సంబేపల్లె, అక్టోబరు 3, ప్రభాతవార్త

పేదలకు కొండంత అండ సీఎం సహాయ నిధి అని ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. సీఎం సహా య నిధి ద్వారా మంజూరైన చెక్కు లను స్థానిక నాయకులతో కలిసి లబ్దిదారులకు శ్రీకాంత్‌రెడ్డి పంపిణీ చేశారు. సంబేపల్లె మండలంలోని గున్నికుంట్ల గ్రామంలోని దిగువ రాచపల్లెకు చెందిన కొండూరు వెంకటరమణ రాజుకు రూ.68వేలు, రౌతుకుంట గ్రామం కుంటకిందపల్లెకు చెందిన ముసలయ్యకు రూ.78వేలు, శెట్టిపల్లె గ్రామం బుర్రా వాండ్లపల్లెకు చెందిన వెంకటేశ్వరిక రూ.16వేలు, వాల్మీకి స్ట్రీట్‌కు చెందిన మహా రాజుద్దీన్‌కు రూ.1.30లక్షలు, వెంకటసుబ్బమ్మకు రూ.1.80లక్షలు చెక్కు లను ఎమ్మెల్యే పంపిణీ చేయడంతో సీఎం జగన్‌కు, ఎమ్మెల్యేకు బాధితులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ప్రాంతీయ ఉత్తమ ఉపాధ్యాయులుగా శంకరయ్య

సంబేపల్లె, అక్టోబరు 3, ప్రభాతవార్త:

అన్నమయ్య జిల్లా సంబేపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సాంఘిక శాస్త్రం (స్కూలు అసిస్టెంట) ఉపాధ్యాయులుగా పని చేస్తున్న తిప్పాయపల్లె శంకరయ్య అంతర్జాతీయ ఉపా ధ్యాయ దినోత్సవం సందర్భంగా ఆకేపాటి వారు ఇచ్చే ప్రాంతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా నరసింహారెడ్డి మాట్లాడుతూ వృత్తినే దైవంగా భావిస్తూ నిత్యం విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధికి పాఠశాల అభివృద్ధికి నిరం తరం కృషి చేస్తూ సమర్థవంతంగా విధులు నిర్వహిస్తున్న శంకరయ్యకు అభినందనలు తెలిపారు.

గుండెపోటుతో సుబ్బమ్మ మృతి బాధాకరం

– మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, యువనేత రితీష్ పరామర్శ

బద్వేలు అర్బన్, అక్టోబరు 3, ప్రభాతవార్త:

పట్టణంలోని నెల్లూరు రోడ్డు ఆంజనేయనగర్‌లో నివాసం ఉండే క్లాస్-1 కాంట్రాక్టర్ ప్రసాద్‌రెడ్డి తల్లి వెంకట సుబ్బమ్మ(83) మంగళవారం ఉదయం గుండెపోటుతో మృతి చెందారు. వివరాల్లోకి వెళ్తే.. వెంకట సుబ్బమ్మ ఎటువంటి అనారోగ్యం గురికాకుండా ఆరోగ్యంగా ఉన్న ఆమె మంగళవారం అకస్మాత్తుగా గుండెపోటు రావడంతో మృత్యువాత పడింది. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, టీడీపీ యువ నేత రితీష్‌రెడ్డి, మార్కెట్ యార్డ్ ఛైర్మన్ రంతు. రెడ్యం వెంకట సుబ్బారెడ్డి, టీడీపీ పట్టణ అధ్యక్షుడు వెంకటరెడ్డి, జడ్పీ టీసీ జయరామ్‌రెడ్డి, సుబ్బారెడ్డి, తూడూరు సుబ్బారెడ్డి, ఎంపీపీ కొండయ్య, కృష్ణారెడ్డి, కౌన్సిలర్ అబ్రహాం, మాజీ కార్పొరేషన్ డైరెక్టర్ మహబూబ్బాషా, జిల్లా మైనార్టీ ఉపాధ్యక్షులు జహంగీర్ బాషా, నాగభూషణంతో పాటు పలువురు నాయకులు వెంకట సుబ్బమ్మ భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మంచితనానికి మారు పేరుగా ఉంటూ 10 మందిలో గుర్తింపు తెచ్చుకున్న వెంకట సుబ్బమ్మ అకాల మరణం బాధాకరమని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం వారి స్వగృహంలో అంత్యక్రియలు జరుగుతాయని వద్దిబోయని ప్రసాద్‌రెడ్డి తెలిపారు.

మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న వారికి కౌన్సెలింగ్

ప్రొద్దుటూరు క్రైం, అక్టోబరు 3, ప్రభాతవార్త:

ప్రొద్దుటూరు రూరల్ పరిధిలోని బైపాస్ చుట్టు పక్కల ప్రాంతాల్లో మద్యం సేవించి వాహనాలు నడుపు తున్న యువకులకు రూరల్ పోలీసు స్టేషన్‌లో ఎస్సై చిరంజీవి కౌన్సె లింగ్ నిర్వహించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడపడం నేరమని కేసులు నమోదు చేసి కోర్టుకు హాజరు పరుస్తామని ఆయన తెలిపారు.

అడ్వాన్స్ టెక్నాలజీ ఉపయోగించి వ్యాపార అభివృద్ధి చేసుకోవాలి

– సౌత్ ఇండియా టాప్‌టెన్ ఫొటోగ్రాఫర్ పోర్టియో వెంకి

కడప వైద్యవిభాగం, అక్టోబరు 3, ప్రభాతవార్త:

అడ్వాన్స్ టెక్నాలజీ ఉపయోగించుకొని వ్యాపార అభివృద్ధి చేసుకోవాలని సౌత్ ఇండియా టాప్ టెన్ ఫొటోగ్రాఫర్ పోర్టియో వెంకి అన్నారు. కడప నగరం జయరాజ్ గార్డెన్‌లో మంగళవారం ఫొటోగ్రాఫర్ల, వీడియోగ్రాఫర్లకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన ఆయన మాట్లాడుతూ ఫొటోగ్రాఫర్లు, వీడియో గ్రాఫర్లు ప్రస్తుతం ఉన్న టెక్నాలజీని ఉపయోగించుకొని వ్యాపార అభివృద్ధి చేసుకోవాలన్నారు. శివ ఫొటో స్టూడియో యజమాని శివ, మంత్ర ఫొటో స్టూడియో యజమాని గణేష్‌లు మాట్లాడారు. మూడు రోజుల పాటు వర్క్‌షాప్ నిర్వహించామని మంచి ఆధరణ లభించిని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫొటోగ్రాఫర్లు, వీడియోగ్రాఫర్లు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ప్రజలకు వరం

ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి

ప్రొద్దుటూరు అక్టోబర్ 3, ప్రభాతార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రజా సంక్షేమం కోసం మహిళా సాధికారత స్వావలంబన దిశగా ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారని అన్నిటికీ మించి నేడు రాష్ట్ర ప్రజల ఆరో గ్యాన్ని సంరక్షించే విధంగా 64 రకాల రోగ నిర్ధారణ పరీక్షలు అనంతరం చికిత్స అందించే కార్యక్రమం చేపట్టినట్లు ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు మంగళవారం స్థానిక శ్రీరాముల కోటలోని పట్టణ ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు ఈ సందర్భంగా పట్టణ ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన వైద్యులు విభాగం ల్యాబ్ తదితర వాటిని పరిశీలించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం గత సంక్షేమ పథకాల కంటే ఎంతో ఉన్నతమైన ఆలోచనగా ఆయన అభిప్రాయపడ్డారు రాష్ట్రంలో ఒకేసారి ఐదు కోట్ల మంది ఆరోగ్యాన్ని సంరక్షించే విధంగా కార్యక్రమాన్ని చేపట్టడం అభినందనీయమన్నారు. ప్రజలు ఆరోగ్యంగా జీవనం కొనసాగించేందుకు రాష్ట్రంలో ఆరోగ్యానికి పెద్ద పీట వేశారని ఆరోగ్యశ్రీ సీఎం సహాయనిధి లే కాకుండా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా ప్రతి ఒక్కరి ఆరోగ్యాన్ని సంరక్షిస్తున్నామన్నారు ఈ కార్య క్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకొని ఆరోగ్యంగా జీవనం కొనసాగిం చాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, మున్సిపల్ పరిధిలోని 41 వార్డుల కౌన్సిలర్లు కో ఆప్షన్ సభ్యులు వైసిపి నాయకులు క్రియాశీలక కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

బాబుతో నేను కార్యక్రమంలో ప్రవీణ్‌కుమార్

ప్రొద్దుటూరు అక్టోబర్ 3, ప్రభాతవార్త

టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుపై ప్రొద్దుటూరు పట్టణంలోని 40 వార్డ్ బుర్ర సాదు మఠం వీధి లో టిడిపి ఇన్చార్జి జీవి ప్రవీణ్ కుమార్ రెడ్డి మంగళవారం ఇంటింటికీ తిరుగుతూ కరపత్రాలు పంపిణీ చేశారు. వైసిపి ప్రభుత్వం చంద్రబాబును నేరుగా ఎదుర్కోలేక తప్పుడు కేసులు బలాయించి అక్రమం గా అరెస్టు చేసి జైలు పాలు చేశారని దుమ్మెత్తి పోశారు. ఈ కార్యక్రమంలో, పల్లా లక్ష్మీదేవి, సావిత్రి, బుర్ర సాదు మఠం భాష, దాదా, అమీర్, పొట్టిపాటి గంగాధర్, శూలం జయ చంద్ర, పొద్దుటూరు పట్టణ అధ్యక్షుడు ఇవి సుధాకర్ రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ బండి విజయభాస్కర్ రెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జబివుల్లా కె.వి కృష్ణారెడ్డి, పాణ్యం సుబ్బారాయుడు, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి తాటి శ్రీనివాసుల యాదవ్, మధుబాబు,35 వార్డ్ నాగ సుబ్బారాయుడు గోపవరం గగ్గుటూరి గౌస్ మొహిద్దిన్, భగత్ సింగ్ కాలనీ పట్నం మా భాష , 14వ వార్డుమస్తాన్ గోలే, బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి సుంకర వేణుగోపాల్, తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి నల్లబోతుల నాగరాజు, లీగల్ సెల్ వినోద్ కుమార్ నూర్, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తమ స్థలాలు ఇప్పించి న్యాయం చేయాలని ఎస్టీల ఆవేదన

ప్రొద్దుటూరు అక్టోబర్ 3, ప్రభాతవార్త

కొత్తపల్లి పంచాయతీలోని సుందరయ్య కాలనీ సమీపంలోని ఎస్టీ వారికి ఇచ్చిన స్థలాల్లో కొందరు భూస్వాములు అక్రమ వెంచర్లు వేశారని తమ న్యాయం చేయాలని స్థానిక తాసిల్దార్ కార్యాలయం ఎదుట మంగళవారం సుందరయ్య కాలనీ ఎస్టీ వాసులు రిలేనిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా కాలనీవాసి వెంకటరమణ మాట్లాడుతూ 2013 వ సంవత్సరంలో 667, 668, 669 సర్వే నంబర్లు గల భూమి స్థానిక సుందరయ్య కాలనీ నివసించే ఎస్సీ ఎస్టీలకు కేటాయించారని, కానీ 10 సంవ త్సరాల తర్వాత కొందరు భూస్వాముల పేరు మీద రిజిస్టర్ అయి వెంచర్లు చేసుకుంటున్నారని వాపోయారు. దీనితో స్థానిక ప్రజలు వెంచర్లను అడ్డుకొని జిల్లా కలెక్టర్ కార్యాలయం,ఆర్డీఓ, ఎంఆర్ఓ కార్యాలయం చుట్టూ తిరుగు తున్నా మాకు న్యాయం జరగలేదన్నారు. మంగళవారం నుండి స్థానిక ఎమ్మార్వో ఆఫీస్ ఆవరణంలో రిలే నిరాహార దీక్షలు చేపట్టినట్టు తెలిపారు. ఇప్పటికైనా స్థానిక, జిల్లా అధికారులు మా విన్నపాన్ని ఆలకించి పరిశీలించి మాకు న్యాయం జరిగే వరకు పట్టణంలో అన్నం బిక్షాటన చేసుకొని మాకు న్యాయం జరిగే వరకు ఇక్కడే అన్నం తింటామన్నారు. న్యాయం జరగని పక్షంలో ఆమరణ నిరాహార దీక్ష చేయడానికి కూడా వెనుకాడబోమన్నారు. ఈ కార్యక్రమంలో చెన్నమ్మ, హేమంత్, రాంబాబు, సిద్దు, లక్ష్మీ, గంగాధర్, నగేష్, నాగార్జున, నాగన్న సుందరయ్య కాలనీవాసులు పాల్గొన్నారు.

ఆ కమిటీ చెల్లుబాటు కాదు

బిసి సంఘం జిల్లా అధ్యక్షులు బుర్రి రాజగోపాల్ యాదవ్

అట్లూరు ప్రభాతవార్త అక్టోబర్ 3

ప్రొద్దుటూరు నియోజక వర్గ రాజు పాలెం మండలంకు జాతీయ బీసీ సంక్షేమ సంఘం అంటూ ప్రకటించిన మండల అధ్యక్ష, ప్రధాన కార్య దర్శులు తో పాటు మిగిలిన కార్య వర్గ సభ్యులు గా వేసిన కమిటీలు చెల్లవు అని జాతీయ బీ సీ సంక్షేమ సంఘం కడప జిల్లా అధ్యక్షుడు బుర్రి రాజగోపాల్ యాదవ తెలిపారు అట్లూరు మండలంలోని ముత్తుకూరు తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ. జాతీయ బీసీ సంఘం అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య. రాష్ట్ర అధ్య క్షుడు డాక్టర్ లాక వెంగళరావు యాదవ్ ఆదేశాల మేరకు వైఎస్ఆర్ కడప జిల్లాలో 30 మండ లాల్లో అధ్యక్షులు కార్యవర్గ సభ్యులను నియమిం చడం జరిగిందని. మిగిలిన 6 మండలాల్లో కూడా బీసీ సంఘం కమిటీలను కమిటీలు ఏర్పాటు చేయడం జరుగుతుందని. మండల కమిటీలు వేసే బాధ్యత జిల్లా అధ్యక్షుడిగా నాకు మాత్రమే బాధ్యత ఉంటుందనితెలిపారు. ఈ మధ్య కాలంలో జాతీయ బీ సీ సంక్షేమ సంఘం పేరుతో మా అనుమతి లేకుండా ప్రకటించిన కార్యవర్గాలు ఏవి చెల్లుబాటు కావు అని తెలియ చేశారు

మద్యం బాటిళ్లు సీజ్

అక్రమ మద్యం అమ్మితే కఠిన చర్యలు : సిఐ

బద్వేల్ అక్టోబర్ 3, ప్రభాతవార్త

బద్వేలు పట్టణంలోని రాజు గారి వీధిలో పొదిలి సత్యనారా యణ తన ఇంటి దగ్గర దొంగ తనంగా మద్యం అమ్ముతున్నా డని రాబడిన సమాచారం మేరకు బద్వేలు పట్టణ వెంకట రమణ, కానిస్టేబుల్స్ వెంకట సుబ్బయ్య ,హరి నారాయణ రెడ్డి, వెంకటేశ్వర్లు, వీర మోహన తదితరులు వెళ్లి తనిఖీ చేయగా అతని నుండి 190 క్వార్టర్ బాటిల్స్ సీజ్ చేయడం జరిగింది. అంతట అతడిని విచారించగా అతడు ఎటువంటి అనుమతులు లేకుండా కొద్దిరోజుల నుండి వివిధ ప్రభుత్వ దుకాణాల నుండి మద్యం సేకరించి వాటిని ఎక్కువ రేటుకు అమ్ముతూ అక్రమ ధనార్జన పొందుతున్నాడు. కనుక దొరికిన 190 మద్యం బాటిల్లను సీజ్ చేసి సదరు సత్యనారాయణ పై కేసు కట్టి కోర్టు వారి ముందు హాజరు పెట్టడమైనది. ఈ సందర్భంగా సి యుగంధర్ మాట్లాడుతూ ఎవరైనా అను మతులు లేకుండా పట్టణంలో మందు బాటిల్స్ అమ్మినట్లయితే వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు..

జనసేన క్రియాశీల సభ్యులకు ఆర్థిక సాయం

ప్రొద్దుటూరు అర్బన్ అక్టోబర్ 3, ప్రభాతవార్త

ప్రొద్దుటూరు వాస్తవ్యుడు జనసేన క్రియాశీల సభ్యుడు సుంకర మురళి కృష్ణ (35) ద్విచక్రవాహనం మీద ప్రయానిస్తూ ప్రమాదానికి లోనయ్ వైద్యులు తన కాలికి శస్త్ర చికిత్స చేశారు. ఆ చికిత్సకు ఐన ఖర్చును జనసేనాని పవన్ కళ్యాణ్ 50 వేల రూపాయల చెక్ ను పంపించి ఉమ్మడి కడప జిల్లా నాయకుల చేతుల మీదుగా అందచేశారు. 5 మంది ఉమ్మడి కడప జిల్లా క్రియాశీల సభ్యులు చెక్కు ద్వారా ఆర్థిక సహాయం పొందారు. జనసేన రాష్ట్ర కార్యదర్శి తాతం శెట్టి నాగేంద్ర ఈ కార్యక్రం నిర్వహించారు.కడప ఇంచార్జ్ సుంకర శ్రీనివాసులు, రాజంపేట ఇంచార్జ్ అతికారి దినేష్, కడప జిల్లా కార్యక్రమాల కమిటీ సభ్యులు జిలాన్ బాషా మరియు అనేక మంది జనసైనికులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ప్రముఖ రంగస్థల నటుడు జయదేవవర్మ మృతి

ప్రొద్దుటూరుఅర్బన్ అక్టోబర్ 3, ప్రభాతవార్త

ప్రముఖ

జగనన్న ఆరోగ్య సురక్ష నిరుపేద రోగులకు ఓ వరం

– స్పెషలాఫీసర్ సందప్ప

తంబళ్లపల్లె, అక్టోబరు 3, ప్రభాతవార్త:

రాష్ట్ర సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిరుపేద రోగుల పాలిట ఓ వరమని మండల స్పెషల్ ఆఫీసర్ సందప్ప పేర్కొన్నారు. మంగళవారం గుండ్లపల్లి పంచాయతీ చెట్లవారి పల్లె పాఠశాలలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఆయనతో పాటు సర్పంచ్ మౌలాలి, మెడికల్ ఆఫీసర్ అనుపమలు ప్రారంభించారు. ఈ సందర్భంగా గుండ్లపల్లి, అన్నగారుపల్లి, గంగిరెడ్డిపల్లి పంచాయతీల మారుమూల గ్రామాల్లోని రోగులు పెద్దఎత్తున వచ్చి వైద్య శిబిరంలో అన్ని రకాల వైద్య పరీక్షలు పొంది వైద్య నిపుణులచే వైద్యం పొంది అనసూయ నారాయణరెడ్డి మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిరుపేద రోగులు సద్వినియోగం చేసుకొని సంపూర్ణ ఆరోగ్యవంతులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంతో ప్రతి ఒక్కరూ వైద్య సేవలు పొందడంతో సీఎం జగన్‌తో పాటు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డిలను కొనియాడారు. కార్యక్రమంలో ఎంపీడీవో సురేంద్రనాథ్, ఏవో ఆనంద్ కుమార్, ఎంఈవో త్యాగరాజు, డా.మునికుమార్, సీహెచ్‌వో సుమతి, వైకాపా మండల అధ్యక్షుడు చౌడేశ్వర, సర్పంచులు తులసీ నాయక్, బాబురెడ్డి, ఏపీఎం గంగాధర్, ఏపీవో అంజనప్ప, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్షతో ప్రజలకు ఉచిత వైద్యం

– స్పెషల్ ఆఫీసర్ శివప్రసాద్

కలికిరి, అక్టోబరు 3, ప్రభాతవార్త:

జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంతో ప్రజలందరికీ ఉచితంగా మెరుగైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ ధ్యేయమని కలికిరి మండలం స్పెషల్ ఆఫీసర్ శివప్రసాద్ అన్నారు. మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలో కలికిరి పంచాయతీ-2 పరిధిలో జగనన్న ఆరోగ్య కార్యక్రమం ఎంపీడీవో గంగయ్య పర్యవేక్షణలో జరిగింది. ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో ప్రజలు హాజరై ఉచితంగా చికిత్సలు చేయించుకున్నారు. వైద్య శిబిరానికి వచ్చిన రోగులు వైద్యాధికారులు చిన్నరెడ్డప్ప, కావ్యగంధ, అవినాష్, హిమబిందు, వైద్యాధికారులు చికిత్సలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. శిబిరానికి సుమారు 200 మందికి పైగా రోగులు హాజరుకావడంతో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం కిక్కిరిసిపోయింది. శిబిరానికి వచ్చిన ప్రజలకు ఎంపీడీవో గంగయ్య, కలికిరి సర్పంచ్ ప్రతాప్‌కుమార్ అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి అన్నమయ్య జిల్లా డీపీఎంవో డా.లోకవర్ధన్ పర్యవేక్షించి రోగులకు చికిత్సలు నిర్వహించారు. అనంతరం వైద్యాధికారులు, వైద్యసిబ్బందికి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంపై పలు సూచనలు చేశారు. దీంతో కార్యక్రమం విజయవంతమైంది. ఈ కార్యక్రమంలో సీహెచ్‌వో ఇందిరా, ఫార్మాసిస్ట్ భారతి, హెల్త్ సూపర్‌వైజర్ హేమలత, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, 104 పైలెట్ సయ్యద్, డేటా ఎంట్రీ ఆపరేటర్ ఆశా, కలికిరి-2 పంచాయతీ కార్యదర్శి విజయేంద్ర, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

ఇతర రాష్ట్రాల వారి పట్ల మేస్త్రీలు అప్రమత్తంగా ఉండాలి

– ఎస్‌కే రహీముల్లా

కలికిరి, అక్టోబరు 3, ప్రభాతవార్త:

పక్క రాష్ట్రాల నుంచి కలికిరి వచ్చి కూలి పనులు చేస్తున్న వారి పట్ల మేస్త్రీలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై ఎస్.కె.రహీముల్లా సూచించారు. మంగళవారం సాయంత్రం మండలంలోని మేస్త్రీలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మండలానికి ఇతర రాష్ట్రాల నుంచి కూలీలు అధిక సంఖ్యలో వచ్చి పనులు చేస్తున్నారని వారి పట్ల మేస్త్రీలు అప్రమత్తంగా ఉండాలన్నారు. వారి వద్ద నుంచి ఆధార్, ఫోన్ నంబరు సేకరించాలన్నారు. దీంతో పాటు వారిపై ప్రత్యేక నిఘా ఉంచాలని ఎవరైనా అనుమానాస్పదంగా కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఎస్సై సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్సై మధుసూదనాచారి, హెడ్‌కానిస్టేబుల్ కొండప్ప, హోంగార్డు నిజాముద్దీన్, మేస్త్రీలు నజీర్, అస్లాం, మరికొందరు పాల్గొన్నారు.

తంబళ్లపల్లె జగనన్న లేఅవుట్ల అవినీతిపై జిల్లా కలెక్టర్ ఫైర్

– విచారణకు నలుగురు కమిటీకి ఆదేశం

తంబళ్లపల్లె, అక్టోబరు 3, ప్రభాతవార్త:

తంబళ్లపల్లె మండల కేంద్రంలోని తంబళ్లపల్లె, పరసతోపు పంచాయతీలోని నిరుపేదలకు రెండు లే అవుట్లలో ఇంటి స్థలాలు పంపిణీ జరిగింది. ఈ ఇంటి స్థలాలు పంపిణీలో భారీ అవినీతి చోటు చేసుకుందని పలువురు లబ్ధిదారులకు తీవ్ర అన్యాయం జరిగినట్లు ఫిర్యాదులు వచ్చాయి. ఈ విషయమై ఎమ్మెల్యే ద్వారకనాథ్‌రెడ్డి సైతం అవినీతిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గత పుక్రవారం జిల్లా కలెక్టరు నిరుపేదల భూముల పంపిణీలో జరిగిన అక్రమాలపై కొరఢా ఝుళిపించాలని డీఎల్‌డీవో సురేంద్రనాథ్, హౌసింగ్ డీఈ శ్రీహరిలతో కమిటీని ఆదేశించారు. తహసీల్దారు శ్రీనివాసులు ఏర్పాటైన కమిటీ సభ్యులతో చర్చించి తంబళ్లపల్లెకు సమీపంలోని ఇట్నేనివారిపల్లి లేఅవుట్, పరసతోపు పంచాయతీలోని మోడల్ స్కూలు లేఅవుట్లలో జరిగిన అక్రమాలపై కూలంకషంగా విచారణకు 18 మంది అధికారులను ఆదేశించారు. నిష్పక్షపాతంగా విచారణ జరిపి అర్హులకు న్యాయం చేయాలని లబ్ధిదారులు కోరుతున్నారు.

జడ్పి సమావేశాల్లో సిహెచ్ రామచంద్రారెడ్డి

రామసముద్రం, అక్టోబర్ 3 ప్రభాతవార్త :

చిత్తూరులో జరిగే జడ్పి సమావేశాల్లో రామసముద్రం మండలానికి చెందిన జడ్పిటిసి సిహెచ్ రామచంద్రారెడ్డి ప్రసంగించారు. మంగళవారం జడ్పిటిసి మాట్లాడుతూ వివిధ పాఠశాలల్లో అసంపూర్తిగా ఉన్న కాంపౌండ్ వాల్స్, మండలంలోని ప్రముఖ క్షేత్రమైన వాలీశ్వరస్వామి కొండకు రీ టెండర్లు వేయాలని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి విన్నవించారు. ఇంకా నడింపల్లె నుండి ఎగువ నల్లప్పగారిపల్లె వరకు, చెంబుకూరు రోడ్డు నుంచి దిగువ నల్లప్పగారిపల్లె రోడ్డు మంజూరు చేయాలని తెలిపారు. అంతేకాకుండా మండలంలోని ఎరువుల దుకాణంలో ఎరువుల ధరల పట్టికలు ఉంచాలని, యూరియా అందుబాటులో ఉంచాలని రైతులకు యంత్ర పరికరాల అందుబాటులో ఉంచాలని కోరారు. ఆరోగ్యశ్రీలో ఉన్న చిన్న చిన్న సమస్యలు శని,ఆదివారాల్లో పనిచేసేలా చూడాలన్నారు. వీటన్నింటిపై మంత్రి స్పందిస్తూ సంబంధిత శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

చంద్రబాబుకు మద్దతుగా కొనసాగుతున్న దీక్షలు

20వ రోజుకు చేరిన మేముసైతం దీక్ష

మదనపల్లె, అక్టోబర్ 3 ప్రభాతవార్త :

మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అరెస్టుకు నిరసిస్తూ బాబుతో మేముసైతం రిలేనిరాహారదీక్షలు కొనసాగుతున్నాయి. మంగళవారం నాటికి 20వ రోజు రిలేనిరాహారదీక్ష చేరింది. అన్నమయ్య సర్కిల్‌లో చేపడుతున్న రిలేని రాహరదీక్షల్లో మాజీ ఎమ్మెల్యే దొమ్మలపాటి రమేష్ మాట్లాడుతూ రాజకీయంగా చంద్రబాబునాయుడును ఎదుర్కోలేకనే కక్షసాధింపుతో అక్రమ అరెస్టు చేసి రిమాండ్‌కు పంపడం జరిగిందన్నారు. కక్షసాధింపులకు ప్రభుత్వం ఇకనైనా స్వస్థి పలకాలన్నారు. స్కిల్ డెవలప్‌మెంటులో అవినీతి జరిగిందనేది వైసిపి అసత్య ప్రచారం చేస్తోందన్నారు. ప్రజావ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న ప్రభుత్వానికి త్వరలోనే ప్రజలు బుద్ధి చబుతారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మెన్ భవానిప్రసాద్, నాయకులు నీలకంఠ, మోడెం సిద్దప్ప, చిన్నబాబు, రామక్రిష్ణ, యశశ్వీరాజ్, ఎర్రబల్లి వెంకటరమణారెడ్డి, ఎస్ఎం.రఫి, మేకల రెడ్డిశేఖర్, నియోజకవర్గ నాయకులు పాల్గొన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకురాలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైఎస్ఆర్ కాలనీలో మౌళిక వసతులు కల్పించండి

కమీషనర్‌కు సిపిఐ నాయకులు విన్నపం

మదనపల్లె, అక్టోబర్ 3 ప్రభాతవార్త :

పట్టణ శివారు ప్రాంతాల్లో ఉంటున్న రెండవ వార్డు వైఎస్ఆర్ కాలనీలో మౌళిక సదుపాయాలు కల్పించాలని సిపిఐ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఐ నియోజకవర్గకార్యదర్శి మురళి మాట్లాడుతూ వైఎస్ఆర్ కాలనీ నల్లగుట్ట జెండామాను ప్రాంతంలో 30కుటుంబాలు 25ఏళ్ళగా నివసిస్తున్నారని ఈ కాలనీకి వెళ్ళేందుకు దారికూడా సక్రమంగా లేదన్నారు. అత్యవసర సమయాల్లో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. నీటి సౌకర్యం కూడా లేకపోవడం వల్ల తాగునీటి కోసం ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. రోడ్లు, కాలువలు, విద్యుత్ సౌకర్యం కల్పించాలని వారు కోరారు. అనంతరం మున్సిపల్ కమీషనర్ ప్రమీలకు సమస్యలపై వినతిపత్రం అందించారు. ఈకార్యక్రమంలో నాయకులు తిరుమల, సూరి, మౌళిలిబాష, జలీల్‌బాషా, మల్లికార్జున కాలనీ వాసులు పాల్గొన్నారు.

టిడిపి కుటుంబీకులను పరామర్శించిన రాష్ట్ర అధ్యక్షులు

మదనపల్లె, అక్టోబర్ 3 ప్రభాతవార్త :

అంగళ్ళు అల్లర్లు కేసులో జైలులో ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకుల కుటుంబాలను తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్‌చినబాబు మంగళవారం పరామర్శించారు. తొలుత మదనపల్లె సబ్ జైలులో ఉన్న టిడిపి నాయకులను పరామర్శించిన అనంతరం వారి స్వగృహాలకు వెళ్ళి కుటుంబీలను ఓదార్చి మనోధైర్యం చెప్పారు. అనంతరం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ చంద్రబాబునాయుడును రాజకీయంగా ఎదుర్కొలేకనే వైకాపా ప్రభుత్వం అక్రమ కేసులు బనాయిస్తోందన్నారు. ప్రజావ్యతిరేక విదానాలకు పాల్పడుతున్న ప్రభుత్వానికి రోజులు దగ్గరపడుతున్నాయన్నారు. 2024ఎన్నికల్లో టిడిపి అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట నాయకులు సురేంద్రయాదవ్, సర్పంచ్ ప్రభాకర్, పెంచుపాడు స్వామి, మహబూబ్‌ఖాన్, నాగరాజు, రవి తదితరులు పాల్గొన్నారు.

కేంద్రమంత్రిని బర్తరఫ్ చేయాలి

ఏఐటియుసి నాయకులు నిరసన

మదనపల్లె, అక్టోబర్ 3 ప్రభాతవార్త :

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి అజయ్‌మిశ్రాను మంత్రి పదవి నుంచి భర్తరప్ చేయాలని ఏఐటియుసి నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం దేశవ్యాప్త బ్లాక్‌డే సందర్భంగా ఏఐటియుసి జిల్లా కార్యదర్శి సురేష్‌కుమార్, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి మురళి, పట్టణ కార్యదర్శి తిరుమల మాట్లాడుతూ రైతులకు ఇచ్చిన లిఖితపూర్వక హామీలను అమలు చేయాలన్నారు. ఉత్తర్‌ప్రదేశ్‌లో రైతులను కారుతో తొక్కించిన ఘటనలో మంత్రిని ఇప్పటి వరకు భర్తరప్ చేయకపోవడం హేమమైన చర్యగా ఉందన్నారు. రైతుల చావుకు కారణమైన వారిని శిక్షించాలన్నారు. టమోటా మార్కెట్‌యార్డు వద్ద సుమారు అరగంటపాటు వీరు నిరసన కార్యక్రమాలు చేపట్టారు.

పాదయాత్ర నిర్వహిస్తున్న టిడిపి నాయకులకు సంఘీభావం



కురబలకోట, అక్టోబర్ 3 ప్రభాతవార్త :

మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తూ శ్రీ సత్యసాయిజిల్లా పుట్టపర్తి నియోజకవర్గం మహదాబాద్ క్రాస్ నుంచి తిరుమలకు పాదయాత్ర చేస్తున్న టిడిపి నాయకులకు రాజంపేట పార్లమెంటరీ నియోజకవర్గ అధ్యక్షులు సురేంద్రయాదవ్ సంఘీభావం తెలిపారు. మంగళవారం వారు తంబళ్ళపల్లె నియోజకవర్గంలోకి ప్రవేశించడంతో స్వాగతం పలికి ఆయన సంఘీభావం తెలిపారు. తంబళ్ళపల్లె నియోజకవర్గంలోకి ప్రవేశించిన టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రామాంజులనాయుడు, సర్పంచ్ నాగేంద్ర, ఎంపిటిసి శ్రీనివాసులు, ఆంజినేయులు రమేష్, బాలక్రిష్ణ, ఎస్వి.రెడ్డిలకు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు అయూబ్‌బాషా, మోహన్‌రెడ్డి, విశ్వనాథ్‌లు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి క్రీడాపోటీల్లో జ్ఞానాంబిక విద్యార్థుల ప్రతిభ

మదనపల్లెక్రైం, అక్టోబర్ 3 ప్రభాతవార్త :

పట్టణంలోని జ్ఞానాంబికన డిగ్రీ కళాశాలకు చెందిన విద్యార్థిని భవ్యశ్రీ రాష్ట్ర స్థాయి కరాటే పోటీలకు ఎంపికైంది. తిరుపతిలో ఈనెల 1న జరిగిన జిల్లా స్థాయి పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనపరచి ప్రథమస్థానంలో నిలిచింది. విజయవాడలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. అదే విధంగా జాతీయస్థాయి త్రోబాల్ పోటీల్లో ఇదే కళాశాలకు చెందిన పురుషోత్తం ఎంపికయ్యారు. యూపిలో జరిగే జాతీయస్థాయి పోటీలకు ఈ విద్యార్థి పాల్గొంటారని తెలిపారు. ప్రతిభ కనపరచిన విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్ ఆర్.గురుప్రసాద్, ప్రిన్సిపాల్ రమాదేవిలు అభినందించారు.

గంగమ్మ గుడికి సర్పంచ్‌చే తారురోడ్డుకు భూమిపూజ

కురబలకోట, అక్టోబర్ 3 ప్రభాతవార్త :

కురబలకోట మండలం తెట్టు గ్రామంలో శ్రీపాలేటి గంగమ్మ ఆలయం వద్దకు తారురోడ్డు పనులకు మంగళవారం భూమిపూజ చేశారు. తంబళ్ళపల్లె ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి చొరవ వల్ల రుషివ్యాలీనుంచి గంగమ్మ గుడి వరకు తారురోడ్డు పనులకు నిధులు మంజూరు చేయించారు. రిషి వ్యాలీ నుంచి గంగమ్మగుడి హరిజనవాడ రోడ్డు వరకు ఈ తారురోడ్డు నిర్మాణం చేపట్టనున్నట్లు ఆ గ్రామ సర్పంచ్ నులక మనోహర్‌రెడ్డి తెలిపారు. ఈ రోడ్డు పనులు పూర్తి అయితే విద్యార్థులకు, ప్రజలకు రాకపోకలకు ఎంతో సౌకర్యంగా ఉంటుందని గుడి ఆలయ ఛైర్మెన్ పూజారి అంజి తెలిపారు.

ఎన్‌సిసిలో మిట్స్ విద్యార్థుల ప్రతిభ

కురబలకోట, అక్టోబర్ 3 ప్రభాతవార్త :

ఎన్‌సిసిలో మిట్స్ విద్యార్థులు ప్రతిభ కనపరిచారు. మంగళవారం మిట్స్ కళాశాలలో నిర్వహించిన విద్యార్థుల ఎంపికలో మొదటిసంవత్సరం బిటెక్ విద్యార్థిలు 48మంది ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ తెలిపారు. చిత్తూరు ఆంధ్రా బెటాలియన్ సుబేదార్, మేజర్ బఫ్‌మేట్, ఎన్‌సిసి అధికారి మహేష్, గణేష్ ఆధ్వర్యంలో ఈ ఎంపికలు నిర్వహించారని ఆయన తెలిపారు. వందమంది పాల్గొనగా 48మంది ఎంపికైనట్లు ఆయన తెలిపారు. ఇందులో బాలురు 29మంది, బాలికలు 19మంది ఎన్‌సిసికి ఎంపికైనట్లు ఆయన తెలిపారు. కళాశాల కరస్పాండెంట్ ఎన్.విజయభాస్కర్‌చౌదరి, ఈడి కీర్తినాదేళ్ళ, ప్రిన్సిపాల్, ఎన్‌సిసి అధికారి నవీన్‌కుమార్‌లు అభినందించారు.

జగనన్న ఆరోగ్య సురక్ష పేదలకు వరంలాంటిది

పీలేరు, అక్టోబరు 03 ప్రభాతవార్తః

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన జగనన్న సురక్ష కార్యక్రమం పేదలకు వరంలాంటిదని కేవి.పల్లె సర్పంచి నాగలక్ష్మి అన్నారు. కేవి.పల్లె సచివాలయంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం చేపట్టారు.ఈసందర్భంగా గర్నిమిట్ట, గ్యారంపల్లె, ప్రభుత్వ వైద్యశాలల సిబ్బందిచే కేవి.పల్లె పంచాయతీ పరిధిలో 352 మందికి వివిధ రకాల వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. ఈకార్యక్రమంలో ఎంపీడీఓ ఉపేంద్రరెడ్డి, ఎంపీపీ ఈశ్వరమ్మ, ఈఓపీఆర్డీ గఫూర్ పీలేరు మార్కెట్ కమిటీ ఛైర్మన్ యల్లయ్య, మండల సచివాలయ కన్వీనర్ సతీష్‌రెడ్డి, కోఆప్షన్ సభ్యులు సైఫుల్లాఖాన్, ప్రత్యేకాధికారి విశ్వనాథ్, డాక్టర్ శ్యామల,రేష్మ,హరి,రెడ్డి చైతన్య వైద్యసిబ్బంది సచివాలయసిబ్బంది పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయులుగా బీవీ.రమణ

పీలేరు, అక్టోబరు 03 ప్రభాతవార్తః

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జంగంపల్లెలో గణిత ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న బీవీ.రమణ రాజంపేట పార్లమెంటు నియోజకవర్గ పరిధిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డుకు ఎంపికైనట్లు జిల్లా పరిషత్ కార్యాలయ అధికారులు సోమవారం సమాచారం అందించారు. ఇతను ఉపాధ్యాయ వత్తిలో 26 సంవత్సరాలుగా విద్యాబోధన చేస్తూ విద్యార్థులకు 100 శాతం ఉత్తీర్ణతకు కృషిచేశారని తెలిపారు. అతని సేవలకు గుర్తింపు అవార్డుకు ఎంపిక చేసినట్లు పేర్కొన్నారు.

ఆలయాలకు వితరణ

పీలేరు, అక్టోబరు 03 ప్రభాతవార్తః

మండలంలోని వేపులబైలు పంచాయతీ వైసీపీనాయకులు మాజీ ఎంపీటీసీ గాయం నాగభూషణంరెడ్డి కుమార్తె గాయం నందు ప్రియ రెడ్డి తను ఓసాఫ్టవేర్ కంపెనీ బెంగుళూరులో ఉద్యోగిగా చేరి తనకు వచ్చిన మొదటి నెల వేతనాన్ని శ్రీఅంకాళమ్మ ఆలయ నిర్మాణానికి విరాళంగా అందజేసింది. ఈసందర్భంగా దాత నందు ప్రియరెడ్డి మాట్లాడుతూ కోరిన కోర్కెలు తీర్చే అమ్మవారి ఆలయ నిర్మాణానికి తన మొదటి నెల వేతనాన్ని విరాళంగా ఇస్తానని మొక్కుకున్నట్లు తెలిపారు. ఆకార్యక్రమంలో భాగంగానే తన మొదటినెల వేతనాన్ని రూ.50వేలు అమ్మవారి ఆలయానికి, అలాగే శ్రీఆంజినేయస్వామి దేవాలయం నిర్మాణానికి రూ.10వేలు విరాళంగా ఇచ్చినట్లు తెలిపారు. దాత తండ్రి గాయం నాగభూషణంరెడ్డి,గాయం కుటుంబ సభ్యులు గాయం కష్ణారెడ్డి, గాయం వెంకటరామిరెడ్డిలు పాల్గొన్నారు.

మాకు న్యాయం జరుగుతుందని నమ్మకం లేదు

– భవ్యశ్రీ తల్లిదండ్రులు

కడప వైద్యవిభాగం, అక్టోబరు 3, ప్రభాతవార్త:

పెనుమూరు మండలం వేణుగోపాలపురంలో అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన భవ్యశ్రీ తల్లిదండ్రులను సోమవారం సాయంత్రం కడప జిల్లా వడ్డెర సంక్షేమ సంఘం సభ్యులు కలవడం జరిగింది. భవ్యశ్రీ తల్లిదండ్రులు సంఘ సభ్యులతో మాట్లాడుతూ మాకు న్యాయం జరుగుతుందని నమ్మకం లేదని పేద వర్గాలకు చెందిన తాము ఆర్థికంగా సామూదజికంగా నిలబడినందున మమ్మల్ని చిన్నచూపు చూస్తున్నారని వచ్చే మెడికల్ రిపోర్టులో కూడా వవాస్తవాలకు దూరంగా ఉంటాయని మేము భావిస్తున్నామని వార్తలు బావిలో పడిపోయిన మూడు రోజులకే తల వెంట్రుకలు ఎలా ఊడిపోతాయని మా బిడ్డను తల గురించి హత్య చేశారని భవ్యశ్రీ తల్లిదండ్రులు వాపోయారు. పద్మావతి కడప వడ్డెర సంక్షేమ సంఘం సభ్యులతో తమ బిడ్డ ఆత్మహత్య చేసుకునే పరిస్థితి, చనిపోవాల్సిన అగత్యం లేదని విన్నవించారు. తమకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వడ్డెర సంక్షేమ సంఘం ఆధ్వర్యం తరుపున బీసీ సంఘం అధ్యక్షులు బత్తల లింగమూర్తి, రమణయ్య, చంద్రగిరి నారాయణ, రాయచోటి, వెంకట సుబ్బయ్య, నాగేశ్వరరావు, రాయచోటి రాచయ్య, బత్తల గోపి తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు న్యాయం చేస్తాం : అడిషనల్ ఎస్పీ సుధాకర్

కడప నుంచి వెళ్లిన వడ్డెర సంక్షేమ సంఘం సభ్యులతో చిత్తూరు జిల్లా అడిషనల్ ఎస్పీ సుధాకర్ మాట్లాడుతూ 24 గంటల్లో భవ్యశ్రీకి సంబంధించిన మెడికల్ రిపోర్టులు అన్ని వచ్చే అవకాశం ఉందని రిపోర్టులు అందగానే తప్పని సరిగా బాధితులకు న్యాయం చేస్తామని తెలిపారు. రిపోర్టులు వస్తే నిందితులను కఠినంగా శిక్షిస్తామని తెలిపారు.

మహిళలను కించపరచడం టీడీపీకే చెల్లింది

– వైసీపీ నేత వెంపలాకు రామాంజనేయ యాదవ్ ధ్వజం

జమ్మలమడుగు, అక్టోబరు 3, ప్రభాతవార్త:

మహిళల పట్ల అసభ్య పదజాలాన్ని ఉపయోగిస్తూ నోటికి వచ్చినట్లు మాట్లాడడం తెదేపా నాయకులకే చెల్లిందని జమ్మలమడుగు నియోజకవర్గ వైసీపీ బీసీ సెల్ కన్వీనర్ వెంపలాకు రామాంజనేయ యాదవ్ పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం ఆయన వద్దిరాలలోని తన నివాస గృహంలో విలేకరులతో మాట్లాడారు. పర్యాటక శాఖామంత్రి రోజాపై మాజీ మంత్రి బండారు సత్యనారాయణ చేసిన తీవ్ర అభ్యంతరకరమైన వ్యాఖ్యలను ఆయన తప్పుపట్టారు. బండారు మాటలను యావత్ సభ్య సమాజం ఛీకొడుతున్నప్పటికీ టీడీపీ నేత లోకేష్ కానీ, ఎమ్మెల్యే బాలకృష్ణ కానీ, ఆ పార్టీకి మద్దతిస్తున్న పవన్ కానీ తప్పు పట్టకపోవడం శోచనీయమన్నారు. ఇలాంటి దుష్ట సంస్కృతి ఇటీవల తెదేపాలో వేళ్లూనుకొని పోయిందని నేతల వ్యక్తిగత జీవితాన్ని కించపరిస్తే తీవ్రస్థాయిలో చర్యలు ఉంటాయని ఆయన హెచ్చరించారు. చంద్రబాబు జైలుకెళ్లి మూడు వారాలు దాటినా స్కిల్ డెవలప్‌మెంట్ కుంభకోనంలో అవినీతి జరగలేదని ఏ ఒక్క టీడీపీ నాయకుడు చెప్పలేకపోతున్నారన్నారు. ఇప్పటికైనా తెదేపా నాయకులు, కార్యకర్తలు తమ నాయకుడు చేసిన అవినీతిని గుర్తించి వాస్తవాలను గ్రహించాలని, మాజీ మంత్రి బండారు వ్యాఖ్యలను టీడీపీ నేతలంతా ముక్తకంఠంతో ఖండించాలని యాదవ్ హితవు పలికారు.

కంప్యూటర్ కోర్సులతో ఉజ్వల భవిష్యత్తు

రాష్ట్ర ఉర్దూ అకాడమి డైరెక్టర్ అబ్దుల్ కలీమ్

పీలేరు, అక్టోబరు 03 ప్రభాతవార్తః

కంప్యూటర్ కోర్సులు చేసేవారికి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని రాష్ట్ర ఉర్దూ అకాడమి డైరెక్టర్ అబ్దుల్ కలీమ్ అన్నారు. మంగళవారం ఆయన కలికిరిలోని ఉర్దూ అకాడమి కేంద్రంలో కంప్యూటర్ శిక్షణ కార్యక్రమం ఆకస్మికంగా తనిఖీచేశారు. ఈసందర్భంగా ఆయన శిక్షకులతో మాట్లాడి కంప్యూటర్ శిక్షణ తీరును అడిగి తెలుసుకున్నారు. మూడు నెలల కోర్సు పూర్తిచేసిన వారికి స్కిల్ డెవలప్‌మెంటు కార్పోరేషన్ రాష్ట్ర ఉర్దూ అకాడమిల సంయుక్త ఆధ్వర్యంలో సర్టిఫికేట్లు ఇవ్వడం జరుగుతుందని అలాగే ఉపాధి అవకాశాలు కూడా కల్పించడం జరుగుతుందన్నారు. శిక్షకులు క్రమం తప్పకుండా ఉర్దూ అకాడమి కేంద్రాలకు హాజరై శిక్షణ తీసుకోవాలన్నారు. సందేహాలు ఏవైనా ఉంటే నవత్తి చేసుకోవాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 33 కేంద్రాల్లో ఈ శిక్షణ కార్యక్రమం విజయవంతంగా జరుగుతోందన్నారు. యువత ఉజ్వల భవిష్యత్తు సీఎం జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యమని యువతకు ఉపాధి కల్పించే కార్యక్రమాలు పథకాలకు వైసీపీ ప్రభుత్వం విశిష్ట ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ఇందులో భాగంగానే జాబ్‌మేళా కార్యక్రమాలు నిర్వహించి యువతకు ఉపాధి కల్పిస్తున్నట్లు తెలిపారు. యువత ప్రభుత్వ పథకాలు కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డిల సహాయంతో పీలేరు నియోజకవర్గంలో జాబ్‌మేళా కార్యక్రమాలు నిర్వహించి వందలాదిమందికి ఉపాధి కల్పించినట్లు తెలిపారు. ఉర్దూబాషాభివద్ధి రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపుతోందని, ఉర్దూ అకాడమి సేవలను మరింత విస్తతం చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కంప్యూటర్ శిక్షణ కేంద్రం ఇన్‌చార్జి నాజ

ఆటోవాలాలకు అండ వైఎస్ఆర్ వాహన మిత్ర..

– వైఎస్ఆర్ వాహనమిత్ర సమావేశంలో ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి

రాయచోటి, అక్టోబరు 3, ప్రభాతవార్త:

ఆటో వాలాలకు అండగా వైఎస్ఆర్ వాహన మిత్ర నిలుస్తుందని వైఎస్ఆర్ సీపీ రాయచోటి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. మంగళవారం రాయచోటి పట్టణంలోని జిల్లా రవాణాశాఖాధికారి కార్యాలయంలో జిల్లా రవాణా అధికారి దినేష్‌చంద్ర అధ్యక్షతన జరిగిన 5వ విడత వైఎస్ఆర్ వాహనమిత్ర లబ్ధిదారుల సమావేశంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ ఆటో, ట్యాక్సీ డ్రైవర్లకు జగన్ ప్రభుత్వం ఇస్తున్న ఏటా రూ.10వేలు ఆర్థిక సహాయం ఇస్తుండడం దేశ చరిత్రలో ఎక్కడా లేదన్నారు. జిల్లా వ్యాప్తంగా 7990 మందికి రూ.7.99 కోట్లు లబ్ధి రాయచోటి నియోజకవర్గ పరిధిలో 1747 మందికి రూ.1.74కోట్లు లబ్ధి పొందారన్నారు. వేలాది మంది ప్రయాణికులను రోజూ సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుస్తూ గొప్ప సేవ చేస్తున్న ఆటో, ట్యాక్సీ డ్రైవర్ల అన్నదమ్ముళ్లకు ధన్యవాదాలు తెలిపారు. జిల్లా కేంద్రంలో ఆటో స్టాండ్ ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. త్వరలో రాయచోటిలో ట్రాఫిక్ పోలీసుస్టేషన్‌ను ప్రారంభిస్తున్నామన్నారు. ఆటో వాలాల ఆశాజ్యోతి సీఎం జగన్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మోటారు వాహనాల తనిఖీ అధికారులు అనిల్‌కుమార్, సుబ్బరాయుడు, అజయ్‌కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ వండాడి వెంకటేశ్వర్లు, మదనపల్లె పరిశీలకులు రమేష్, ఆసీఫ్ అలీఖాన్, గౌస్‌ఖాన్, అల్తాఫ్, ఫయాజ్ అహమ్మద్, జయన్న నాయక్, బాస్కర్, రవీంద్రయాదవ్, సలీం, మాజీ కౌన్సిలర్ ఆనందరెడ్డి, ట్రాన్స్‌పోర్టు కానిస్టేబుల్లు, పెద్దఎత్తున ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

కొత్తపల్లి యూపీహెచ్‌సీలో జగనన్న ఆరోగ్య సురక్ష

రాయచోటి రూరల్, అక్టోబరు 3, ప్రభాతవార్త:

పేద మధ్య తరగతి కుటుంబాల ప్రజలకు జేఏఎస్ క్యాంపులు ఎంతో ఉపయోగకరమని మున్సిపల్ వైస్‌ఛైర్మన్ ఫయాజ్ రెహమాన్ అన్నారు. ప్రజల ఆరోగ్యం మీద డా.వైఎస్ఆర్ ప్రత్యేక దృష్టి పెట్టి ఆరోగ్యశ్రీ పథకం పెట్టి ప్రజల గుండెల్లో నిలిచారని గుర్తు చేశారు. మంగళవారం కొత్తపల్లిలో నిర్వహించిన కార్యక్రమాన్ని కమిషనర్ గంగా ప్రసాద్‌తో కలిసి క్యాంప్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద ప్రజలకు జగనన్న ఆరోగ్య సురక్ష ఎంతో ఉపయోగకరమని అన్ని రకాల పరీక్షలు నిర్వహించి అవసరమైన వైద్యం అందిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ మల్లికార్జున, టీపీవో లక్ష్మి, డీఎంహెచ్‌వో కార్యాలయ నోడల్ అధికారి విష్ణు, మెడికల్ అధికారులు డా.మహేశ్వర్‌రాజు, డా.భాను ప్రకాష్, జియావుల్లా, ఏఎన్ఎం, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజల ఆరోగ్య సంరక్షణ జగనన్న ప్రభుత్వ లక్ష్యం

– మార్కెట్ ఛైర్మన్ విశ్వనాథ్‌రెడ్డి

రామాపురం, అక్టోబరు 3, ప్రభాతవార్త:

ప్రజల ఆరోగ్య సంరక్షణ ప్రభుత్వ లక్ష్యమని పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని సంకల్పంతో జగనన్న ఆరోగ్య సురక్ష పథకాన్ని సీఎం జగన్ మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టారని మార్కెట్ కమిటీ ఛైర్మన్ విశ్వనాథరెడ్డి అన్నారు. మండలంలోని గువ్వల చెరువు సచివాలయంలో జగనన్న ఆరోగ్య సురక్ష పథకం వాటి ప్రాధాన్యత గురించి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా విశ్వనాథరెడ్డి మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డి సీఎం అయిన తరువాత పేద ప్రజల ఆరోగ్యం కోసం ఎన్నో పథకాలు ప్రవేశపెట్టారని దేశంలో ఏ సీఎం చేయని సాహసోపేతమైన కార్యక్రమాలను చేస్తున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి విజయ్‌కుమార్, జడీనపటీసీ సభ్యుడు వెంకటరమణ, మండల ఉపాధ్యక్షుడు రవిశంకర్‌రెడ్డి, మండల అభివృద్ధి అధికారి హైదర్‌వలీ, ఎస్సై కొండారెడ్డి, ఆ గ్రామ సర్పంచ్, ఎంపీటీసీ మౌలా, సభ్యులు, వైసీపీ నాయకులు శివయ్య, శ్రీధర్‌రెడ్డి, సచివాలయ సిబ్బంది, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలి

– మండల అధ్యక్షులు మద్దిరేవుల సుదర్శన్‌రెడ్డి

లక్కిరెడ్డిపల్లె, అక్టోబరు 3, ప్రభాతవార్త:

విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతో పాటు మెనూ ప్రకారం భోజనం వడ్డించాలని అన్నమయ్య జిల్లా ఎంపీపీల సంఘం అధ్యక్షులు మద్దిరేవుల సుదర్శన్‌రెడ్డి, మాజీ ఎంపీపీ కొండయ్యలు పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని బాలయోగి గురుకుల పాఠశాలను వారు తనిఖీ చేశారు. అనంతరం విద్యార్థుల హాజరు పట్టికతో పాటు ఉపాధ్యాయ సిబ్బంది పనితీరుపై ఆరా తీశారు. నిరుపయోగంగా ఉన్న మంచినీటి జలాన్ని మరమ్మతులు చేయించి అందుబాటులోకి తేవాలని కోరగా శుద్ధినీటి జలాన్ని అందిస్తామని హామీ ఇచ్చారు. నిర్మాణ దశలో ఉండి అసంపూర్తిగా ఉన్న భవాన్ని వెంటనే వినియోగింలోకి తేవాలని త్వరలో పూర్తి చేసేలా చూస్తామని క్రీడా మైదానం కూడా ఏర్పాటు చేసే విధంగా ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్తామన్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో కోఆప్షన్ సభ్యులు సయ్యద్ అమీర్, ఎంపీటీసీ జగన్‌మోహన్‌రెడ్డి, లక్ష్మీనారాయణ, ఉప సర్పంచ్ రాజారెడ్డి పాల్గొన్నారు.

విత్తన విక్రయ కేంద్రాలు తనిఖీ

దువ్వూరు, అక్టోబరు 3, ప్రభాతవార్త:

విత్తన విక్రయ దుకాణాలను మండల వ్యవసాయాధికారి అమర్‌నాథ్‌రెడ్డి తనిఖీ చేశారు. ఇటీవల రైతులు ఎక్కువగా పంటలు సాగు చేస్తున్నందున విత్తన విక్రయాలపై నిఘా లేదని వార్తలు రావడంతో ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దువ్వూరులోని 3 దుకాణాలను తనిఖీ చేశామని ప్రస్తుతం రైతులు సాగు చేసే విత్తనాలు నాణ్యంగా ఉన్నాయని తెలిపారు. రైతులు లైసెన్సులు గల డీలర్ల వద్ద కొనుగోలు చేసి రసీదులు పొందాలన్నారు. ప్రభుత్వ అనుమతి లేని విత్తనాలు, ఇతర విత్తనాలు అమ్ముతున్నారనే విషయం తెలుసుకొని తనిఖీ చేయడం జరిగిందన్నారు. నిబంధనల మేరకు డీలర్లు విక్రయించాలని లేనిపక్షంలో చర్యలు తప్పవన్నారు. ఎవరైనా రైతులు ఫిర్యాదు చేస్తే విత్తన చట్టం ప్రకారం చర్యలుంటాయని హెచ్చరించారు. జొన్న, మొక్కజొన్న ఇతర పంటలు సాగు చేసే రైతులు తప్పకుండా ఆయా కంపెనీల ఆర్గనైజర్లతో అగ్రిమెంటు, బిల్లులు పొందాలని తెలిపారు. విత్తనోత్పత్తి చట్టం ప్రకారం ఏదైనా పొరపాటు జరిగితే ప్రయోజనం ఉంటుందన్నారు.

21వ రోజుకు చేరుకున్న రిలే దీక్షలు

జమ్మలమడుగు, అక్టోబరు 3, ప్రభాతవార్త:

మాజీ సీఎం నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా చేపట్టిన రిలే నిరాహారదీక్షలు మంగళవారానికి 21వ రోజుకు చేరుకున్నాయి. ఈ దీక్షలను జమ్మలమడుగు నియోజకవర్గ ఇన్‌ఛార్జి చదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన వైకాపా ప్రభుత్వం అక్రమంగా అరెస్టు చేయడం దుర్మార్గమని తీవ్రంగా ఖండించారు. అనంతరం తెదేపా వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ చిత్రపటానికి, శ్రీకృష్ణదేవరాయల విగ్రహానికి పూలమాలలు వేసి దీక్షలను ప్రారంభించారు. చిన్న, నవీన్ రాయల్, జితేంద్ర రాయల్, దువ్వూరు మురళీ, సూర్య రాయల్, కొండయ్య, నాగరాజు, సుమన్, రాజేష్ రాయల్, పులికొండ, జక్కల సాయి సుధీర్ బాబు, సంజీవరాయుడు, పి.బాబు, సురేష్ రాయల్, సుబ్బరాయుడు, మధు రాయల్, దివాకర్ రాయల్, సిద్ది రామకృష్ణ, మిరియాల జనార్ధన్, మురళీ, వెంకట్ రాముడు, వెంకట సుబ్బయ్య, శ్రీనివాసులు, వీరశేఖర్, మహేష్, సూరి, నాగేంద్ర, చంద్రశేఖర్, రామకృష్ణయ్య, రమేష్, శివరామ ప్రసాద్, శ్రీనివాసులు, అరవింద్, రాజేష్, సుబ్బరామయ్య, దాదిశెట్టి శీను, నాగసుబ్బయ్య, మహేష్, రాజు, అంకాలయ్య, భరత్‌రాయల్, కీష్టయ్య, మల్లికార్జున, సుబ్బరాయుడు, బాబు, సత్యనారాయణ, లక్ష్మీనారాయణ, శ్రీనివాసులు, సాంబశివుడు, సురేష్, బాలిశెట్టి అయ్యవారయ్య, ప్రసాద్, సుబ్రమణ్యం, వినోద్, ప్రసాద్, రవిత, రాజేష్, నవీన్, మల్లికార్జున, పురుషోత్తం, అంజి, సునీల్, జనార్ధన్ బాబు, సుబ్రమణ్యం, రంగనాయకులు, మోహన్, మహేష్, వరప్రసాద్, వెంకటేష్, శంకర్, రమణమూర్తి, రవికుమార్, సంజీవ, గురుప్రసాద్, గురునాథ్, హర్ష రాయల్, కిరణ్, సూరి, ఉరుటూరు బాబు, మాజీ ఎమ్మెల్సీలు నారాయణరెడ్డి, శివనాథరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి రమణారెడ్డిలు సంఘీభావం తెలిపారు.కార్యక్రమంలో జమ్మలమడుగు ఎనియోజకవర్గ బలిజ సంఘం సోదరులు, తెదేపా నాయకులు, కార్యకర్తలు, దేవగుడి కుటుంబ అభిమానులు పాల్గొన్నారు.

ప్రతి పేదవాడికి ఉచిత వైద్య సేవలు

దువ్వూరు, అక్టోబరు 3, ప్రభాతవార్త:

గ్రామాల్లో ఉన్న ప్రతి పేద వాడికి ఉచితంగా వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని మండల ప్రత్యేక అధికారి ఓబులేసు నందన్, తహసీల్దార్ రమాకుమారీలు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని చల్లబసాయిపల్లె గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద వారికి రూపాయి ఖర్చు లేకుండా ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా వైద్య సేవలు అందజేస్తున్నారన్నారు. ప్రభుత్వ వైద్యులతో పరీక్షలు చేయించి వైద్యం చేయించడం పేదలకు ఓ వరమన్నారు. వైద్య సేవలు అందిన తరువాత అవసరమైన వారికి ఆరోగ్యశ్రీ ద్వారా కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్సలు అందజేస్తారన్నారు. ప్రతి ఆరోగ్య శిబిరాలు ప్రజలు వినియోగించుకోవాలన్నారు. వైద్యశిబిరంలో 200 మందికి వివిధ రకాల వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జగదీశ్వర్‌రెడ్డి, వైద్యులు సురేష్‌బాబు, వికసిత, సుప్రజ, పుష్ప, మాజీ సర్పంచ్ లక్ష్మీనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే జగనన్న ప్రభుత్వ ధ్యేయం

– ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి

సంబేపల్లె, అక్టోబరు 3, ప్రభాతవార్త:

రైతు సంక్షేమమే జగనన్న ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. సంబేపల్లె మండలం దేవపట్ల గ్రామం బుడ్డారెడ్డిగారిపల్లెలో నూతనంగా నిర్మించిన ఎఫ్‌పీవో (రైతు ఉత్పాదక సంఘాల) కలెక్షన్ సెంటర్ ప్రారంభంలో ఎంపీపీ ఆవుల నాగశ్రీలక్ష్మి, మాజీ డీసీఎంఎస్ ఛైర్మన్ ఆవుల విష్ణువర్ధన్‌రెడ్డి సర్పంచుల సంఘం అధ్యక్షుడు చిదంబర్‌రెడ్డి, సీనియర్ నాయకులు గొర్ల రమేష్‌రెడ్డి, మండల కన్వీనర్ ఉదయ్‌కుమార్‌రెడ్డి, మాజీ సర్పంచ్ వెంకటరామిరెడ్డిలతో కలిసి శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ కలెక్షన్ సెంటర్‌ను నిర్మించుటకు మొత్తం ఖర్చు రూ.15క్షలు ఖర్చయినట్లు తెలిపారు.కార్యక్రమంలో తహసీల్దారు మహేశ్వరి భాయి, ఎంపీడీవో నరసింహులు, డీఆర్‌డీఏపీడీ సత్యనారాయణ, జిల్లా ఉద్యాన శాఖాధికారి రవిచంద్రబాబు, మండల ఉద్యాన అధికారి ఎన్.వినతా బాయి, ఏపీఎం సంజీవ్‌రాజు, సచివాలయ సిబ్బంది, ఎఫ్‌పీవో గ్రూప్ సభ్యులు ఇతర వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

సార ఊట ధ్వంసం

చిన్నమండెం, అక్టోబర్ 3ప్రభాతవార్త:

మండలంలోని బోనమల పంచాయతీలోని నగిరి గ్రామంకి దగ్గరలోని అటవీ ప్రాంతంలో మంగళవారం ఎస్ఐ రమేష్ బాబు ఆధ్వర్యంలో సారాబట్టిని వేలలీటర్ల సారాఊట ధ్వంసం చేసినట్లు ఎస్ఐ తెలిపారు. ఈ సారా బట్టి శ్రీనివాసులు నాయుడు, నాగేంద్రలకు చెందినదిగా అనుమానిస్తూ దర్యాప్తు చేస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

అభిషేక్‌రెడ్డిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

రామాపురం, అక్టోబరు 3, ప్రభాతవార్త:

మండలంలోని నల్లగుట్టపల్లె పంచాయతీ కొత్తపల్లికి చెందిన అభిషేక్‌రెడ్డి ఇటీవల బెంగళూరులో రోడ్డు ప్రమాదంలో గాయపడి విశ్రాంతి తీసుకుంటున్న అభిషేక్‌రెడ్డిని మంగళవారం మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్‌రెడ్డి పరామర్శించారు. ప్రమాదానికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. వారితో వైసీపీ నాయకుడు రాష్ట్ర యువజన విభాగ జనరల్ సెక్రటరీ సూరం వెంకటసుబ్బారెడ్డి, వైస్ ఎంపీపీ బాబు, సర్పంచ్ వెంకటరామిరెడ్డి ఆదిరెడ్డి, మాజీ ఎంపీటీసీ హరినాథ్‌రెడ్డి, దువ్వూరు ఆంజనేయులు, ధ్రువకుమార్‌రెడ్డి, రాఘవరెడ్డి, మునిరెడ్డి, జనార్ధన్‌రెడ్డి, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలందరి సంక్షేమమే లక్ష్యంగా వైఎస్ జగన్ పాలన

పులివెందుల, అక్టోబరు 03, ప్రభాతవార్త :

ప్రజలందరి సంక్షేమమే లక్ష్యంగా సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పాలన సాగుతోందని పులివెందుల మున్సిపల్ ఇన్‌ఛార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి అన్నారు. పులివెందులలోని కచేరిరోడ్డు, ఆకులవీధి, నివేదిత స్కూల్, తదితర ప్రాంతాలలో మంగళవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. స్థానికులను వైఎస్ మనోహర్‌రెడ్డి ఆప్యాయంగా పలకరించి వారి బాగోగులు అడిగి తెలుసుకున్నారు. ముందుగా కడియాల బ్రదర్స్ లక్ష్మినారాయణ, జనార్ధన్ ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికారు. దివంగత నేత డాక్టర్ ఈసీ వర్ధంతి సందర్భంగా మెకానిక్ శేఖర్ ఆధ్వర్యంలో డాక్టర్ ఈసీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంధుల ఆశ్రమంలో రామ్మోహన్ ఆధ్వర్యంలో అంధులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. గడపగడపకు వెళ్లి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ డాక్టర్ వరప్రసాద్, కమీషనరు నరసింహారెడ్డి, మార్కెట్ కమిటి ఛైర్మన్ చిన్నప్ప, ఓతూరు రసూల్, కౌన్సిలర్లు ఖాదర్‌బాషా, కాంతమ్మ, కోడిరమణ, పార్నపల్లె కిషోర్, సిద్దయ్య, డేనియల్, విజయ్‌కుమార్‌నాయుడు, రంగనాయకులు, గండి రాము, రవి, తదితరులు పాల్గొన్నారు.

9 మంది పేకాట రాయుళ్లు అరెస్ట్

ప్రొద్దుటూరు క్రైం, అక్టోబరు 3, ప్రభాతవార్త:

ప్రొద్దుటూరు హౌసింగ్ బోర్డు కాలనీలో పేకాట ఆడుతున్న 9 మందిని అరెస్టు చేసినట్లు టుటౌన్ ఇన్‌స్పెక్టర్ జి.ఇబ్రహీం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముందస్తు సమాచారం మేరకు తమ సిబ్బందితో దాడులు నిర్వహించి అరెస్టు చేయడం జరిగిందన్నారు. వారి వద్ద నుంచి రూ.43,450 నగదుతో పాటు పేక ముక్కలు స్వాధీనం చేసుకున్నామని ఆయన తెలిపారు.

డాక్టర్ ఈసీ గంగిరెడ్డికి ఘన నివాళులు

పులివెందుల, అక్టోబరు 03, ప్రభాతవార్త :

ప్రముఖ చిన్నపిల్లల వైద్యుడు డాక్టర్ ఈసీ గంగిరెడ్డి వర్ధంతి సందర్భంగా మంగళవారం ఆయన కుటుంబ సభ్యులు ఘనంగా నివాళులర్పించారు. డాక్టర్ ఈసీ కుమార్తె, సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సతీమణి వైఎస్ భారతి, డాక్టర్ సుగుణమ్మ, ఈసీ కుమారుడు డాక్టర్ దినేష్‌రెడ్డి, వైఎస్ మనోహర్‌రెడ్డి, వైఎస్ ప్రమీలమ్మ, వైఎస్ కుటుంబీకులు, మున్సిపల్ ఛైర్మన్ వరప్రసాద్, తదితరులు గంగిరెడ్డి సమాధికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

దేశంలో ఎక్కడా లేని విధంగా జగనన్న ఆరోగ్య సురక్ష

జమ్మలమడుగు, అక్టోబరు 3, ప్రభాతవార్త:

దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రతి ఇంటిని జల్లెడ పడుతూ ప్రజల ఆరోగ్య సమస్యలను క్షేత్రస్థాయిలోనే గుర్తించి ఒక్క రూపాయి కూడా ఆర్థిక భారం లేకుండా పేద ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించడమే లక్ష్యంగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి సీఎం జగన్ శ్రీకారం చుట్టారని ఎమ్మెల్యే డా.సుధీర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం జమ్మలమడుగు మున్సిపాలిటీ పరిధిలోని సాయిబాబా గుడి వద్ద ఉన్న అర్బన్ హెల్త్ సెంటర్‌లో పాల్గొని స్వయంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్, కమిషనర్, అధికారులు, వార్డు కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేకహోదా ఆంధ్రుల హక్కు

వేంపల్లె, అక్టోబరు 03, ప్రభాతవార్త :

రాష్ట్ర విభజన సందర్భంగా ఆనాడు కేంద్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం నవ్యాంధ్రప్రదేశ్‌కు 3వరాలు ఇచ్చిందని కాంగ్రెస్ రాష్ట్ర మీడియా ఛైర్మన్ డాక్టర్ ఎన్.తులసిరెడ్డి అన్నారు. మంగళవారం వేంపల్లెలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. ప్రత్యేకహోదా, రాయలసీమకు, ఉత్తరాంధ్రకు బుందేల్‌ఖండ్ తరహా ప్యాకేజి, కడప జిల్లాకు స్టీల్ ప్లాంటు, పోలవరం సహా రూ.5లక్షల కోట్ల ప్రాజెక్టుల అమలు వరాలను కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిందన్నారు. ప్రత్యేక హోదా ఏపీకి భిక్ష కాదు.. ఇది రాష్ట్రానికి సంజీవిని అన్నారు. ప్రస్తుతం దేశంలో 10 రాష్ట్రాలలో ప్రత్యేకహోదా అమలులో ఉందన్నారు. ప్రాంతీయ పార్టీలైన వైకాపా, టీడీపీ, జనసేన పార్టీలకు ప్రత్యేకహోదా ఇచ్చే శక్తి, కనీసం తెచ్చే శక్తి లేదన్నారు. కాంగ్రెస్ పార్టీకి మాత్రమే హోదా అమలు చేసే శక్తి ఉందని, కావున వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని తులసిరెడ్డి విజ్ఞప్తి చేశారు.

12 మంది జూదరులు అరెస్ట్

దువ్వూరు, అక్టోబరు 3, ప్రభాతవార్త:

మండల పరిధిలోని పెద్దసింగనపల్లె గ్రామంలో జూదం ఆడుతున్న 12 మందిని అదుపులోకి తీసుకొని వారి వద్ద రూ.12వేలు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై శ్రీనివాసులు తెలిపారు. రాబడిన సమాచారం మేరకు గ్రామ సమీపంలోని 2 జూద శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలియడంతో దాడులు చేశామన్నారు. వీరిపై కేసు నమోదు చేసి మైదుకూరు కోర్టుకు హాజరుపరుస్తున్నట్లు తెలిపారు.

జగనన్న ఆరోగ్య సురక్షపై అవగాహన కల్పించాలి

డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ చంద్రహాసరెడ్డి

బ్రహ్మంగారిమఠం అక్టోబర్ 3, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష పైన ప్రజలకు అవగాహన కల్పించి క్యాంపుకు తీసుకు రావలసిన బాధ్యత గ్రామీణ వైద్య ఆరోగ్య సిబ్బందిపై ఉందని డిప్యూటీ కడప డి.ఎం.హెచ్.ఓ. డాక్టర్ చంద్రహాసన్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని డి.నేలటూరు సచివాలయం నందు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఓపి ల్యాబ్ ఫార్మసీ తదితర కౌంటర్లుసందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టోకెన్ ఇచ్చిన ప్రతి ఒక్కరూ క్యాంపుకు హాజరు కావాలని ప్రత్యేక నిపుణులైన వైద్యాధికారులు దగ్గర అవసరమున్నవారు వైద్యం చేయించుకోవాలని వారికి సూచించారు. అనంతరం వైద్య సిబ్బందితో రివ్యూ మీటింగ్ ఏర్పాటు చేసి జరగబోయే ప్రోగ్రాముల గురించి వివరిస్తూ తగిన సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. అలాగే రెఫర్ చేసిన కేసులను ఫాలోఅప్ చేసి మానిటరింగ్ చేయవలెనని క్యాంపుకు సిబ్బంది అంతా సరైన సమయానికి హాజరు అవుతూ ప్రోగ్రాములన్ని కూడా సక్సెస్ చేయాలని వారికి సూచించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి నరసింహారెడ్డి, ఎంపీడీవో వెంగముని రెడ్డి, వైద్యాధికారులు మల్లేష్, సంపత్ కుమార్ , ఆర్థో స్పెషలిస్ట్ డాక్టర్ కృష్ణ ప్రసాద్, డాక్టర్ లక్ష్మీదేవి, డాక్టర్ ఝాన్సీ సూపర్వైజర్లు వైద్య సిబ్బంది ,ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, వాలంటీర్లు, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

ఒంటిమిట్టఆక్టోబర్3ప్రభాతవార్త:

జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని మండలంలోని చింతరాజుపల్లిలో రాజంపేట ఎమ్మెల్యేమేడా వెంకటమల్లికార్జునరెడ్డి ప్రారంభించారు. మంగళవారం మండలంలోనిచింతరాజుపల్లిలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిదిగా విచ్చేసిన ఎమ్మెల్యే ప్రజలకు బరోసా కలిగేలా వైద్య పరీక్షలు చేయించుకున్నరు.ముఖ్యమంత్రి చేస్తున్నకార్యక్రమాలను అభివృద్దిని ప్రజలకు తెలియజేశారు. లక్షమంది సిబ్బంది జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా ప్రజలకు వైద్యం ఆందాలనిఈ కార్యక్రమాన్నిప్రారంభించారాన్నరు. ప్రతి పక్షాలు చేస్తున్న దుష్ప్రచారాలను ప్రజలు గమనించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ సురేషకుమార్,రాష్ట్ర డైరక్టర్ ఆకేపాటి వేణుగోపాల్‌రెడ్డి, తహ సిల్దార్ మాదవీలత, మండల వైద్యాదికారి హిమ స్వేతా,మండల వైకాపా ఆద్యక్షు డు గజ్జలశ్రీనువాసులరెడ్డి, సర్పంచ్ ప్రతినిది రమణ,ఎంపిటిసి నారాయణరెడ్డి, నాగేశ్వర్‌రెడ్డి,మండల ఆదికారులు, ప్రజాప్రతినిదులు

పేదలకు రక్ష జగనన్న ఆరోగ్య సురక్ష

– మాజీ జిల్లా పరిషత్ వైస్ ఛైర్మెన్ దేవనాథరెడ్డి

చిన్నమండెం, అక్టోబర్ 3ప్రభాతవార్త:



పడమటి కోన మండలంలోని పడమటికోన గ్రామంలో మంగళవారం గ్రామ సచివాలయంలో జగన్న ఆరోగ్య సురక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంను జడ్పీ మాజీ వైస్ ఛైర్మెన్ దేవనాథ్ రెడ్డి ప్రారంభించి మాట్లాడుతూ పేదలకు రక్ష జగనన్న ఆరోగ్య సురక్ష అని తెలిపారు. పేద ప్రజలను కోసం మన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న సురక్ష కార్యక్రమం ఏర్పాటు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు సునీతరెడ్డి, సంయుక్త రియాజ్, ఎంపిడివో సురేష్‌బాబు, వైసిపి నాయకులు బాబు రెడ్డి, గురివిరెడ్డి, శేషారెడ్డి, రాజారెడ్డి, శివారెడ్డి, రమణారెడ్డి, రామచంద్రారెడ్డి, గంగులయ్య, వైద్య సిబ్బంది, సచివాలయ సిబ్బ ంది, గ్రామ వాలంటరీలు పాల్గొనా న్నరు.

రైతులకు సంబంధించిన భూ సమస్యలు పరిష్కరించండి

– ఏపీ టూరిజం డైరెక్టర్ ఒత్తలూరు సాయికిశోర్‌రెడ్డి

ఓబులవారిపల్లె, అక్టోబరు 3, ప్రభాతవార్త:

ఓబులవారిపల్లె మండలంలో ఉన్న 27 పం చాయతీల్లో రైతులకు ప్రజ లకు సంబంధించిన భూ సమస్యలు భూములు ఆన్ లైన్, చుక్కల భూముల ఆన్‌లైన్ రెగ్యులర్ భూమి కొలతలు ఇటువంటి సమస్యలు దృష్టికి వచ్చినా వెంటనే పరిష్కరించాలని మంగళ వారం స్థానిక తహసీల్దారు కార్యాలయంలో తహసీల్దార్ పుల్లారెడ్డితో సమావేశమై పలు భూ సమస్యలపై వినతుల ద్వారా పరిష్కరించాలని తహసీల్దారును కోరారు. చిన్నఓరంపాడు, పెద్దఓరంపాడు తదితర జడ్‌హెచ్‌డీసీ భూ సమస్యలు అర్హులకు